

19న పుట్టపర్తికి మోదీ

సత్యసాయి శతజయంత్యుత్సవాలకు హాజరుకానున్న ప్రధాని



(మెయిన్‌లో...)



జగతి సిగలో ప్రేమపుష్పం

- అమృతమూర్తి సత్యసాయి
- శత జయంతికి సిద్ధమైన పుట్టపర్తి



ప్రేమ, కరుణ మానవ రూపంలో ఉంటే..! నిస్వార్థ సేవ నేలపై నడయాడితే..! అవి నిస్సందేహంగా పుట్టపర్తి సత్య సాయి బాబాలాగే కనిపిస్తాయి. మారుమూల పల్లెలో పుట్టి, ఆధ్యాత్మిక చింతనతో ఎదిగి, అవతార ప్రకటనతో సత్యసాయిగా మారిన మహనీయులు.. ఆయన. ఆధ్యాత్మిక బోధనలతో ప్రపంచాన్ని తన వైపు తిప్పుకుని, ఆ ప్రపంచానికి చక్రవర్తిగా ఎదిగారు. విశ్వగురువుగా అవతరించారు. మనిషి ఆనందమయ జీవితానికి సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింసలే సోపానాలని బోధించారు. కరువుసీమలో తడారిన గొంతులకు జలసిరులిచ్చిన కారుణ్యమూర్తి ఆయన. ఉచిత విద్య, వైద్యంతో అభాగ్యుల బతుకులు మార్చి, వారి హృదయాల్లో భగవంతుడిగా కొలువయ్యారు. 'అందరినీ ప్రేమించండి.. అందరికీ సేవ చేయండి' అనే నినాదంతో తన ధార్మిక, సేవా కార్యక్రమాలను విశ్వవ్యాప్తం చేశారు. తాను నడయాడిన నేలపై తన సంస్థల సేవలు కొనసాగేలా తీర్చిదిద్దారు. సత్యనారాయణగా జన్మించి.. సత్యసాయిగా అవతరించిన ఆయన.. ఈ నేలపై నడయాడి వందేళ్లు అవుతోంది. అందుకు గుర్తుగా పుట్టపర్తిలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సత్యసాయి శత జయంతి ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో సత్యసాయి జీవిత విశేషాలు, ఆయన సేవలలో కొన్నింటిపై నేటి నుంచి 'ఆంధ్ర జ్యోతి' ప్రత్యేక కథనాలు అందిస్తోంది.





బాబా చిన్ననాటి చిత్రాలు



సాయినామం.. విశ్వవ్యాప్తం..



- ఆధ్యాత్మిక బోధనలతో గుర్తింపు
- మానవాళికి మహోన్నత సేవలు
- శాంతి వేదిక ప్రశాంతి నిలయం

6

శాంతి.. ప్రేమను చాటాలి..!

- భక్తులకు అసౌకర్యం కలగకూడదు
- సత్యసాయి శతజయంతి గుర్తుండిపోవాలి
- అధికారులకు మంత్రుల కమిటీ సూచన



మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్, వేదికపై మంత్రులు ఆనం, సవిత, అనగాని, సత్యకుమార్

పుట్టపర్తి టౌన్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): సత్యసాయి శతజయంతి ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ నేతృత్వంలోని మంత్రుల కమిటీ మంగళవారం సమీక్ష నిర్వహించింది. పుట్టపర్తిలోని సాయి ఆరామంలో కలెక్టర్ శ్యాంప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, వైద్య మంత్రి సత్యకుమార్ యాదవ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు. ఉత్సవాల సన్నాహాలు, భద్రత, వసతి, రవాణా, వైద్యం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను పూర్తిచేయాలని మంత్రి అనగాని సూచించారు. భక్తి, శాంతి, ప్రేమను చాటేలా ఉత్సవాలను నిర్వహించాలని సీఎం చంద్రబాబు సూచించారని అన్నారు. ఆ దిశగా అధికారులు పని చేయాలని అన్నారు. ట్రస్టు సభ్యుల సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశించారు. శతజయంతి ఏర్పాట్ల గురించి కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. శతజయంతి ఉత్సవాలకు పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తామని ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు.

● గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని లోటుపాట్లను సరిదిద్దుకోవాలని మంత్రి పయ్యావుల కేశవ్ సూచించారు. భక్తులకు తగిన సౌకర్యాలను కల్పించాలని అన్నారు. చిత్రావతి ట్యాంక్‌బండ్‌పై జంగిల్ క్లియరెన్స్ చేసి అభివృద్ధి చేయాలని అన్నారు.

● భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలను అంతర్జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ప్రధానమంత్రి పర్యటనకు తగిన ఏర్పాట్లుచేయాలని ఆదేశించారు. జిల్లా వైద్యాధికారులతో మాట్లాడి వైద్య సదుపాయాలు కల్పించాలని అన్నారు. వైద్యపరమైన అత్యవసర పరిస్థితులకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

● శత జయంతి వేడుకలపై సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారని మంత్రి సవిత అన్నారు. ఈ నెల 17 నుంచి 23 వరకు ప్రముఖులు (మిగతా 6లో...)



కాంతులీనుతున్న శ్రీసత్యసాయి నివాసం.. యజుర్‌మందిర్

పారిశ్రామికాభివృద్ధికి పెద్దపీట: ఎంపీ బీకే

పీహెచ్‌ఏ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ స్థాపనకు భూమిపూజ



మాట్లాడుతున్న బీకే పార్థసారథి

పెనుకొండ రూరల్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): పారిశ్రామికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి పేర్కొన్నారు. మండలంలోని అమ్మవారిపల్లి పారిశ్రామికవాడలో పీహెచ్‌ఏ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో పరిశ్రమ ఏర్పాటుకు సీఎం చంద్రబాబునాయుడు మంగళవారం వర్చువల్‌గా భూమిపూజ చేశారు. అమ్మవారిపల్లి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంపీ హాజరై శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. జిల్లా పారిశ్రామిక హబ్‌గా మారనుందన్నారు. పీహెచ్‌ఏ యూనిట్ ఎండీ మాన్‌షిబ్ కిమ్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చక్కటి సహకారం అందిస్తోందనీ, అందుకే ఇక్కడ పరిశ్రమ ఏర్పాటు చేస్తున్నామన్నారు. యువతకు గణనీయమైన ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. అనంతరం చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని విద్యార్థులు ఎల్‌ఈడీ స్ర్కీన్‌పై వీక్షించారు. కార్యక్రమంలో ఆర్డీఓ ఆనంద్‌కుమార్, తహసీల్దార్ స్వాతి, పరిశ్రమల అధికారి నాగరాజు, నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ, ఏపీఐఐసీ జెడ్‌ఎం నాగకుమార్, జోనల్ మేనేజర్ దేవకాంతమ్మ, సింగిల్‌విండో అధ్యక్షుడు పోతిరెడ్డి, మాజీ సర్పంచ్ సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఎట్టకేలకు నియామకం

కొత్తచెరువు, నవంబరు11(ఆంధ్రజ్యోతి)సమగ్రశిక్ష ప్రాజెక్టు పరిధిలో సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్ నియామక ప్రక్రియ ఎట్టకేలకు మంగళవారం పూర్తి చేశారు. 10 పోస్టులకు ఆగస్టులో ఇంటర్వ్యూలు నిర్వహించారు. అప్పటినుంచి ఆ పోస్టులకు ఎంపికైన వారి వివరాలను అధికారులు గోప్యంగా ఉంచారు. ఎంపికైన వారు తమకు న్యాయం చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో 7 పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేశారు. అలెస్కోగా ముజబూర్ రహిమాన్, ఐఈ కోఆర్డినేటర్‌గా పుల్లన్న, సీఎంఓగా హరిప్రసాద్, అసిస్టెంట్ ఏఎంఓగా చంద్రశేఖర్, ఏఎస్ఓగా ఫణిరాజ్‌శర్మ, ఏపీఓగా మాధవరెడ్డి, ఏజీసీడీఓగా అనితను ఎంపిక చేసి నియామక పత్రాలను మంగళవారం అంజేశారు. దీంతో వారు కేటాయించిన పోస్టుల్లో చేరిపోయారు. ప్లానింగ్ కోఆర్డినేటర్, ఏఎస్ఓ,అసిస్టెంట్ ఐఈఆర్టీ పోస్టులకు అభ్యర్థులు లేరని విద్యాశాఖాధికారులు తెలిపారు.

అంతా జీరో..!

ఐరన్ ఫ్యాక్టరీల్లో జీరో వ్యాపారం

ప్రభుత్వ నిబంధనలు గాలికి

ప్రశ్నిస్తే బెదిరింపులు.. జంకుతున్న అధికారులు

'పురం' పారిశ్రామిక వాడల్లో ఇష్టారాజ్యం

గోళ్లాపురం పారిశ్రామిక వాడలో విజిలెన్స్ అధికారుల తనిఖీలు (ఫైల్)



నిబంధనల ఉల్లంఘన

హిందూపురం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): ఐరన్ ఫ్యాక్టరీలు నిబంధనలను తుంగలో తొక్కుతూ, జీరో వ్యాపారంతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నాయి. హిందూపురంలోని తూమకుంట, గోళ్లాపురం పారిశ్రామికవాడలో అత్యధికంగా ఐరన్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. ఇక్కడ చిన్న, పెద్దవి కలిసి 60 నుంచి 70దాకా ఉన్నాయి. అత్యధిక ఫ్యాక్టరీల్లో జీరో వ్యాపారం సాగుతున్నట్లు విజిలెన్స్ దాడుల్లో వెలుగు చూసింది. ఇక్కడున్న వాటిలో చాలా పరిశ్రమలు ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వారివే. చాలా మంది కర్మాగారాల యజమానులు రాజకీయాలతో ముడిపడి ఉన్నారు. దీంతో ఇక్కడి అధికారులను సైతం బెదిరిస్తూ యథేచ్ఛగా వ్యాపారం కొనసాగిస్తున్నారు.

జీరో వ్యాపారమే అధికం

హిందూపురం మండలంలోని తూమకుంట, గోళ్లాపురం పారిశ్రామికవాడలో ఉన్న పరిశ్రమల్లో అత్యధికంగా జీరో వ్యాపారం సాగుతున్నట్లు విజిలెన్స్ దాడులతో వెలుగుచూసింది. ముఖ్యంగా ఇక్కడికి తీసుకొచ్చే ముడి సరుకు జీరోలోనే వస్తుంటుంది. పగటిపూట వచ్చే లారీలకే వేబిల్లులు, రికార్డులు చూపుతారు. ఎక్కువ శాతం రాత్రి 12 నుంచి తెల్లవారులోపు వచ్చే లారీలు లెక్కల్లో చూపరు. పరిశ్రమల్లో తయారయ్యే ఉత్పత్తుల్లో 40 శాతమే చూపుతున్నట్లు ఓ అధికారి పేర్కొన్నారు. రికార్డుల్లో మాత్రం లెక్కలు సక్రమంగా కనిపిస్తాయి. పగటిపూట వచ్చిన ముడిసరుకు పరిశ్రమలో తయారైన ఉత్పత్తికి సక్రమంగా రికార్డు ఉంటాయి. రాత్రిపూట వచ్చే ముడిసరుకు రాత్రిపూటే తరలిపోయే తయారైన సరుకుకు రికార్డులు ఉండవు. అర్ధరాత్రి దాటాక పరిశ్రమలపై అధికారులు తనిఖీలు చేస్తే బండారం బయటపడుతుంది. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటనేది అంతుబట్టడం లేదు. పరిశ్రమల్లో విద్యుత్ బిల్లులు పరిశీలించి గంటకు ఎంత ఉత్పత్తి అవుతుంది, ఎంత విద్యుత్ వినియోగమవుతుందని లెక్కలు తీస్తే జీరో వ్యాపారం బయటపడవచ్చు.

ప్రశ్నిస్తే బెదిరింపులు

తూమకుంట, గోళ్లాపురంలో ఉన్న ఐరన్ పరిశ్రమల్లో అత్యధికంగా యజమానులు ఉత్తరాది రాష్ట్రాలవారే. వీరిలో ఎక్కువ మంది రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు. దీంతో ఇక్కడ అధికారులు దాడులు చేయాలన్నా జంకుతున్నారు. అధికారులు పరిశ్రమల్లోకి వెళ్లిన వెంటనే పైస్థాయి నుంచి ఫోన్లు వస్తుండటంతో వెనుతిరుగుతున్నారు. ఈ పరిశ్రమల్లో ఘోరాలు జరిగినా స్థానిక పోలీసులు వెళ్లాలంటే యజమానుల అనుమతి కావాలి. దీన్నిబట్టి ఈ పరిశ్రమల యజమానుల హవా ఎంతగా కొనసాగుతుందో అర్థం చేసుకోవచ్చు.

నామమాత్రపు దాడులతోనే సరి

ఈ పరిశ్రమల్లో అప్పుడప్పుడు తూతూమంత్రంగా దాడులు జరుపుతూ చేతులు దులుపుకుంటున్నారు. విజిలెన్స్ అధికారులు దాడులు చేస్తేతప్ప మిగిలిన శాఖల అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడరు. దీనిని బట్టి పరిశ్రమల యజమానులకు భయపడుతున్నారా లేక వారితో సత్సంబంధాలు కొనసాగుతున్నాయా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏడాదిలో ఒకటి రెండుసార్లు మాత్రం దాడులు చేస్తుంటారు. అనంతరం రికార్డులను వాణిజ్య పన్నులశాఖకు అప్పగిస్తారు. తరువాత ఏమి జరుగుతుందో పరిశ్రమల యజమానులు, సంబంధిత అధికారులకే ఎరుక.

ఇక్కడున్న పరిశ్రమల్లో ఏడాదికి కోట్ల రూపాయలు టర్నోవర్ అవుతుంది. ఒక్క పరిశ్రమలో కూడా నిబంధనలు పాటించడంలేదన్నది బహిరంగ రహస్యం. పరిశ్రమల్లో కాలుష్యం విపరీతంగా ఉంటుంది. వాటి నుంచి వచ్చే వ్యర్థాలు ఎక్కడికక్కడే వదిలేస్తారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ఒక్క మొక్క కూడా నాటరు. ఆదాయంలో రెండు శాతం సీఎస్ఆర్ నిధుల కింద కలెక్టర్‌కు ఇవ్వాలి. కానీ ఏ ఒక్క పరిశ్రమ కూడా ఈ నిబంధనలు పాటించడం లేదు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు పరిశ్రమలపై దృష్టిసారిస్తే ప్రభుత్వానికి ఆదాయం చేకూరుతుంది.

కర్ణాటక వే బిల్లులు

తూముకుంట, గోళ్లాపురం పారిశ్రామికవాడలో ఉత్పత్తి అయ్యే ఐరన్‌కు సంబంధించి వేబిల్లులు కర్ణాటకకు చెందినవే ఎక్కువగా ఉంటాయి. ఎందుకంటే ఆ రాష్ట్రంలో కొంతమంది వేబిల్లులు రూ.2వేల నుంచి రూ.5వేలలోపు అమ్ముకుంటుంటారు. దీంతో ఆ వేబిల్లులతో సరుకును మన రాష్ట్రం మీదుగా తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. పరిశ్రమలకు అన్ని సదుపాయాలు, సౌకర్యాలు, రాయితీలు మన రాష్ట్రం నుంచి పొందుతూ ఆదాయం మాత్రం కర్ణాటకకు తరలిస్తుంటారు. ఇందుకోసం గౌరీబిదనూరు సమీపంలో అడ్రస్ పెట్టుకుని అక్కడ చిన్నపాటి గదులకు ఈ పరిశ్రమల పేర్లు రాసి ఉంటారు. ఆ అడ్రస్‌లతో వేబిల్లులు పొంది మన ప్రాంతంలో తయారయ్యే ఐరన్‌ను ఇతర ప్రాంతాలకు పంపుతూ మన ఆదాయానికి గండి కొడుతున్నారు. ఇలా నెలకు సుమారు రూ.2కోట్లదాకా నష్టం వస్తున్నట్లు అధికారుల అంచనా.

తరచూ దాడులు చేస్తేనే..



తూముకుంట, గోళ్లాపురం పారిశ్రామికవాడలోని ఫ్యాక్టరీల్లో జీరో బిజినెస్ జరగకుండా ఉండాలంటే కఠినంగా వ్యవహరించాలి. ఇందుకోసం ఆయా ఫ్యాక్టరీలపై నిత్యం నిఘా ఉంచాలి. అప్పుడప్పుడు దాడులు చేస్తే సరిపోదు. తరచూ తనిఖీలు చేయాలి. ఉన్నతాధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి మన రాష్ట్రానికి రావాల్సిన ఆదాయానికి గండి పడకుండా చూస్తాం.

-కృష్ణవేణి, సీటీఓ, హిందూపురం

ద్వంద్వ విధానాలతో కూటమి ప్రభుత్వం మోసం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య

7

25నుంచి నీటి విడుదల

హెచ్చెల్సీ ఎస్ఈ సుధాకర్‌రావు

15 రోజుల్లో సరిహద్దు సర్వే నివేదిక

7

ప్రతి కుటుంబానికీ ఉద్యోగం

అదే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి పయ్యావుల కేశవ్

ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌కు శంకుస్థాపన



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కేశవ్

అనంతపురం న్యూటౌన్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): ప్రతి కుటుంబానికీ ఉద్యోగావకాశం కల్పించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నుల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. మంగళవారం ప్రకాశం జిల్లా కనిగిరి మండలం పెద ఈర్లపాడు నుంచి 50 ఎంఎస్ఎంఈ పార్కులకు వర్చువల్‌గా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేశారు. అందులో భాగంగా జిల్లా కేంద్రంలోని జేఎన్‌టీయూ రోడ్డులో గల పట్టుపరిశ్రమ శాఖ కార్యాలయ ప్రాంగణంలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ శంకుస్థాపన (మిగతా 6లో...)

జల సవ్వడి..

మడకశిర నియోజకవర్గానికి కృష్ణాజలాలు

నెరవేరుతున్న దశాబ్దాల కల... అన్నదాతల్లో ఆనందం

మడకశిర.. వెనుకబడిన ప్రాంతం. సముద్ర మట్టానికి ఎత్తులో ఉన్న ప్రాంతం. కర్ణాటక సరిహద్దు ప్రాంతం కూడా. నీటి వనరులే లేవు. కొన్నేళ్లుగా వర్షాభావ పరిస్థితుల కారణంగా భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయి. బోరుబావులు ఎండిపోతున్నాయి. పంటల సాగుకు అవకాశం లేకుండాపోతోంది. తీవ్ర కరువు తరుముకొస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో వందల కిలోమీటర్ల దూరంలోని కృష్ణానది నుంచి నీరు వస్తోంది. హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణాజలాలు మడకశిర నియోజకవర్గంలో సవ్వడి చేస్తున్నాయి. వాటిని చూసిన రైతులు, ప్రజలు ఆనందపరవశులవుతున్నారు. ఈ ప్రాంతంలో పంటల సాగు పెరిగి.. పచ్చదనం పరుచుకుంటుందని పేర్కొంటున్నారు.

మడకశిర, నవంబరు11(ఆంధ్రజ్యోతి): నియోజకర్గంలో సాగునీటి వనరులు లేకఈ ప్రాంత రైతులు వర్షాధారిత, బోర్ల కింద పంటలు సాగు చేసుకునే వారు. వేసవి వచ్చిందంటే నియోజకర్గంలోని ఐదు మండలాల్లో భూగర్భజలాలు అడుగంటిపోయి సాగు, తాగు నీటికి తీవ్ర ఇబ్బందులు పడేవారు. పండ్ల, వక్క తోటలను కాపాడుకునేందుకు ట్యాంకర్ల ద్వారా నీరు తోలుకోవాల్సి వచ్చేది. ఈ పరిస్థితుల్లో నియోజకవర్గానికి నీరిచ్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పెనుకొండ మండలంలోని గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణాజలాలను పారిస్తోంది. ఇప్పటికే నియోజకవర్గంలో పలు చెరువులు నింపింది. అన్ని చెరువులు నింపే దిశగా చర్యలు చేపడుతోంది.

హామీ నెరవేర్చిన చంద్రబాబు

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మడకశిరకు వచ్చినపుడు ఈ ప్రాంతంలో నీటి సమస్య తీవ్రంగా ఉందనీ, కృష్ణా జలాలు ఇవ్వాలని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి విన్నవించారు. హంద్రీనీవా కాలువల ద్వారా ఈ ప్రాంత చెరువులను నింపి తాగు, సాగునీటి సమస్య పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి అప్పట్లో హామీ ఇచ్చారు. గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి మడకశిరను నీరిచ్చే కాలువ పనులు అసంపూర్తిగా ఉండిపోయాయి. గత వైసీపీ పాలనలో కాలువ నిర్వహణను గాలి కొదిలేశారు. చంద్రబాబు హామీ మేరకు వెంటనే చర్యలు చేపట్టారు. 90 కిలోమీటర్ల హంద్రీనీవా కాలువలలో పూడిక, కంపచెట్లు తొలిగించేందుకు రూ.87 లక్షలు నిధులు మంజూరు చేశారు. యుద్ధప్రాతిపదికన పనులు పనులు పూర్తి చేశారు. సెప్టెంబరు 26న గొల్లపల్లి రిజ్వాయర్ నుంచి నీటిని వదిలారు. 38 రోజులు అవుతోంది. మడకశిర మండలంలోని మణూరు చెరువు పూర్తిగా నిండిపోయింది. హరేసముద్రం చెరువుకు నీరు చేరుతోంది. నెలాఖరుకు అమరాపురం ప్రాంతంలో కృష్ణమ్మ పరవళ్లు తొక్కనుంది. దీంతో రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీంతో సాగు, తాగునీటి సమస్య పరిష్కారం అవుతుందనీ, పంటల సాగు విస్తీర్ణం కూడా పెరుగుతుందని పేర్కొంటున్నారు.



హంద్రీనీవా కాలువలో పరవళ్లు తొక్కుతున్న కృష్ణాజలాలు

మళ్లీ పంటలు సాగు చేసుకోవచ్చు



వర్షాలు కురవక, పంటలు పండక, చెరువుల్లో నీరులేక, భూగర్భజలాలు అడుగంటి పోయి తాగు, సాగునీటికి ఇబ్బందులు పడుతుండేవారం. బోర్లు ఎండిపోతూ పంటల సాగువిస్తీర్ణం కూడా తగ్గుతూ వచ్చింది. ప్రస్తుతం కృష్ణాజలాలతో చెరువులు నింపుతుండడంతో నీటి కష్టాలు తీరనున్నాయి. మళ్లీ పంటలు సాగుచేసుకోవచ్చు.

-రైతు మంజునాథ్, నాగేనహళ్లి

హామీ నెరవేరుస్తున్నాం: ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



ఎన్నికల హామీ అమలుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. త్వరలో అమరాపురం చెరువును నింపుతాం. వైసీపీ హయాంలో హంద్రీనీవా కాలువకు నీరు వదలక కంపచెట్లు పెరిగిపోయాయి. వాటన్నింటినీ యుద్ధప్రాతిపదికన తొలగించి నీరు పారిస్తున్నాం. రత్నగిరి, రాళ్ళపల్లి రిజర్వాయర్ల నిర్మాణ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మంజూరుకు కృషి చేస్తా. ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం.

హరేసముద్రం చెరువుకు చేరుతున్న కృష్ణాజలాలు

ఇప్పటికే మడకశిర మండలంలోని మణూరు చెరువు నిండి హరేసముద్రం చెరువుకు నీరు చేరుతోంది. నెలాఖరుకు అమరాపురం చెరువుకు కృష్ణాజలాలు చేరుతాయి.

-నాగార్జున, హెచ్ఎన్ఎస్ఎస్ ఏఈ

సాయినామం.. విశ్వవ్యాప్తం

ఆధ్యాత్మిక బోధనలతో గుర్తింపు
మానవాళికి మహోన్నత సేవలు
శాంతి వేదిక ప్రశాంతి నిలయం

మానవజాతి అంతటినీ ఒకే కుటుంబంగా ఏకం చేసి ప్రతి ఒక్కరిలో ఆత్మసత్యమును స్థిరముగా నెలకొల్పి ప్రకాశింపజేయడానికి నేను అవతరించాను. ఇదే మీ అందరికీ సాయి సందేశం. నవయుగానికి వైతాళికులు కండి.. స్వార్థము, దురాశ, ద్వేషము, హింసను వదిలిపెట్టండి. మీకు.. మీరు జ్యోతి స్వరూపులుగా ఉండండి. ఇతరులకు వెలుగు బాటను చూపండి.

సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస అనే పంచ సూత్రాలను ఎవరు ఆచరిస్తారో వారి జీవితం సుఖమయంగా, ఆనందంగా సాగుతుంది. నిత్యం సత్యాన్ని పలుకుతూ, ధర్మాన్ని పాటిస్తూ, శాంతిని కోరుకుంటూ, హింస చేయక, ప్రతి జీవరాశికి ప్రేమను పంచడమే పరమావధిగా మానవులు మసులుకోవాలి.

-సత్యసాయి బాబా



పుట్టపర్తి, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): సత్యసాయి బాబా.. ప్రపంచానికి ఆధ్యాత్మిక గురువు. ఆధ్యాత్మిక బోధనలతో ప్రపంచాన్ని భక్తి వైపు మళ్లించారు. విలువల జీవితాన్ని వివరించారు. మనిషికి ఆనందమయ జీవితం ఎలా సాధ్యమో వివరించారు. బోధనలు, సేవలతో అన్ని దేశాల్లో భక్తులను సంపాదించుకున్నారు. కొన్ని దేశాల అధినేతలు.. సత్యసాయి భక్తులయ్యారు. మానవాళికి బోధనలే కాదు.. మహోన్నత సేవా కార్యక్రమాలు చేశారు. తాగు నీరు, వైద్యం, విద్య తదితర ఎన్నో సేవలు చేశారు. ఎందరికో ఆరాధ్యు డయ్యారు. అలాంటి సత్యసాయి బాబా జీవితం గురించి తెలుసుకుందాం..

బాల్యం, విద్య..

1926లో పుట్టపర్తి ఓ కుగ్రామం. అలాంటి మారుమూల గ్రామంలో 1926 నవంబరు 23న పెద్దవెంకమరాజు, ఈశ్వరమ్మ దంపతులకు ఏడో సంతానంగా సత్యనారాయణ జన్మించారు. తాత కొండమరాజు భాగవత, రామాయణ, ఆధ్యాత్మిక బోధనలు చేసేవారు. సత్యనారాయణ బాల్యం నుంచి జీవుల పట్ల కరుణ, ప్రేమ చూపేవారు. మిత్రులను సైతం బాలగోపాలుడి వలె భావించేవారు. ఐదేళ్ల వయసులోనే మిత్రులకు గాలిలో చేతులు ఊపి ఆహార పదార్థాలు, పండ్లను అందించేవారు. ఇది చూసిన వారు ఇదేదో మాయ అనుకునేవారు. బుక్కపట్నం వెళ్లి పాఠశాలలో చదివేవారు. పాఠశాలకు సరిగా వెళ్లకపోవడంతో కొన్ని రోజులు పశువులు మేపేందుకు పంపారు. గ్రామ సమీపంలో ఉన్న చిత్రావతి నదిలో మిత్రులతో కలిసి ఆడుకునేవారు. అప్పట్లో ఇసుక కుప్పలు చేసుకొమ్మని చెప్పి.. అందులో నుంచి మిత్రులు అడిగినది తీసి ఇచ్చేవారని ప్రచారం. గ్రామంలో ఎక్కువ మంది సత్యనారాయణ ప్రవర్తన చూసి దెయ్యమో.. భూతమో పట్టిందని చెప్పుకునేవారు. ఈశ్వరమ్మ.. తన కుమారుడిని కదిరికి తీసుకెళ్లి భూతవైద్యుడికి చూపించారు. ఆయనపై గాట్లు పెట్టి, నిమ్మకాయ పిండి తలస్నానం చేయించారు. అయినా మార్పు రాకపోవడంతో దెయ్యం కాదనీ, ఆధ్యాత్మికతత్వం అంటూ కొంతమంది పేర్కొన్నారు. ఇంటి పక్కనే ఉన్న కరణం సుబ్బమ్మ.. సత్యనారాయణ మహిమలను చూసి, ఆకర్షితురాలయ్యారు. గొప్ప వ్యక్తి కాగలరని తన వంతు సహకారం అందించారు.

అవతార ప్రకటన

సత్యనారాయణ అన్న శేషంరాజు దగ్గర ఉంటూ ఉరవకొండలో చదువుకునేవారు. అదే సమయంలో సత్యనారాయణ ఆధ్యాత్మిక బోధనలు చేసేవారు. కొంతమంది గొప్పవ్యక్తి అంటూ పేర్కొన్నారు. అన్న మాత్రం.. తమ్ముడికి ఏదో దెయ్యం పట్టిందని అనుమానించారు. 1940 అక్టోబరు 20న ఆంజనేయులు తోటలోని బండమీద కూర్చుని తాను సాయిబాబానంటూ అవతార ప్రకటన చేశారు. ఆ తరువాత అక్కడి నుంచి పుట్టపర్తి చేరుకున్నారు.

కరణం సుబ్బమ్మ ఆశ్రయం



సత్యసాయి మహిమల పట్ల ఆకర్షితురాలైన కరణం సుబ్బమ్మ.. సామాన్య బాలుడు కాదని భావించి ఆశ్రయం కల్పించారు. బాబా కోసం ఇప్పుడున్న పెద్ద వెంకమరాజు కల్యాణమండపం ప్రాంతంలో చిన్న ఆశ్రమాన్ని ఏర్పాటు చేశారు. అక్కడే బాబా ఉంటూ ఆధ్యాత్మిక బోధనలు చేసేవారు. సత్యసాయి బోధనలు, ఆధ్యాత్మిక ప్రసంగాలు గ్రామాన్ని దాటి పట్టణాలు, రాష్ట్రాలకు విస్తరించాయి. దీంతో సుదూర ప్రాంతాల నుంచి సత్యసాయి దర్శనం కోసం ఎందరో వచ్చేవారు.

ప్రశాంతి నిలయం స్థాపన

సత్యసాయి దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య పెరగడంతో మరో ఆశ్రమం నిర్మించాలనుకున్నారు. 1948 జనవరి 14న ప్రశాంతి నిలయం పేరిట భవన నిర్మాణానికి సత్యసాయి పూజలు చేశారు. అప్పట్లో రవాణా కమిషనర్ హనుమంతరావు, కొంతమంది భక్తులు పూజలో పాల్గొన్నారు. సత్యసాయి 25వ జన్మదిన వేడుక సందర్భంగా 1950 నవంబరు 23న ఆశ్రమాన్ని ప్రారంభించారు. అక్కడి నుంచి బోధనలు, ప్రసంగాలు అందించేవారు. సత్యసాయి దర్శనానికి విదేశాల నుంచి భక్తుల రాక పెరిగింది. దీంతో ప్రశాంతి నిలయం ప్రత్యేకంగా పట్టణ వాటిక ఏర్పడడమేకాక విశాలమైన దర్శన భవనాన్ని నిర్మించారు. 5 వేల మంది భక్తులు కూర్చుని సత్యసాయి దర్శనం చేసుకునే విధంగా సాయికుల్వంత్‌ను తీర్చిదిద్దారు. ఏటా నవంబరులో సాయి కుల్వంత్‌లో ఆరు రోజులపాటు సత్యసాయి జన్మదిన వేడుకలను నిర్వహించేవారు. అప్పట్లో సత్యసాయి దర్శనానికి దేశవిదేశాలకు చెందిన దేశాధినేతలు సైతం హాజరయ్యేవారు. సత్యసాయి శివైక్యం తర్వాత సాయికుల్వంత్ వేదికగా జయంతి వేడుకలు నిర్వహిస్తున్నారు.



ప్రతి కుటుంబానికీ ఉద్యోగం

(5వ పేజీ తరువాయి)

కార్యక్రమానికి మంత్రి కేశవ్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈనెల 13 నుంచి విశాఖపట్నంలో నిర్వహించనున్న సీఐఐ సమ్మేళనం రాష్ట్ర దశ, దిశను మార్చనుందన్నారు. రూ.10 లక్షల కోట్లకుపైగా విలువైన ఒప్పందాలు కుదుర్చుకుంటామన్నారు. తద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. రూ.16 కోట్లతో ప్లాటెడ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తుండడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేయదలచిన ప్రతి ఒక్కరికీ తగిన ప్రోత్సాహకాలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వెంకటశివుడు యాదవ్, కలెక్టర్ ఆనంద్, ఆర్డీఓ కేశవనాయుడు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నాగకుమార్, మేనేజర్లు సాయిసాగర్, శివమోహన్ కృష్ణ, స్థానిక కార్పొరేటర్ రామాంజనేయులు, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ పవన్, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంగాచారి పాల్గొన్నారు.

మంత్రి కేశవ్ గురుభక్తి


గురువు గంగాధరశాస్త్రిని ఆలింగనం చేసుకున్న మంత్రి కేశవ్

పుట్టపర్తి రూరల్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): సత్యసాయి విద్యాసంస్థల పూర్వ విద్యార్థి, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్.. తన గురువు ప్రొఫెసర్ గంగాధర శాస్త్రిని పుట్టపర్తిలో కలుసుకున్నారు. ఆయనకు పాదాభివందనం చేసి, గురుభక్తిని చాటుకున్నారు. ప్రశాంతి నిలయం క్యాంపస్‌లో చదువుకున్న రోజుల జ్ఞాపకాలను గురువుతో పంచుకున్నారు. తన విద్యార్థి ఆర్థిక మంత్రిగా, మంచి వక్తగా ఎదగడం గర్వంగా ఉందని గంగాధర శాస్త్రి అన్నారు. తనతో పాటు ఎంతోమంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దిన గురువులు సమాజానికి మార్గదర్శకులను మంత్రి కేశవ్ అన్నారు.

శాంతి, ప్రేమను చాటాలి

(5వ పేజీ తరువాయి)

వస్తారని, అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పుట్టపర్తికి నలుదిక్కుల రోడ్డు మరమ్మతులు చేపట్టాలని సూచించారు.

- మహా సమాధి దర్శనానికి వచ్చే భక్తులకు అన్నిసౌకర్యాలు కల్పించాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచించారు. వాహనాలకు పార్కింగ్ సమస్య లేకుండా చూడాలని అన్నారు.
- భక్తులకు గుర్తుండిపోయేలా శతజయంతి ఉత్సవాలకు నిర్వహించాలని ఎమ్మెల్యే పల్లె సింధూరా రెడ్డి అన్నారు. పట్టణంలో చేపట్టిన పనులకు సంబంధించి పలు సూచనలు చేశారు. సమావేశంలో డీఐజీ షిమోషి, ఎంపీ పార్థసారధి, ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, జేసీ మౌర్య భరద్వాజ్, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, ఆర్డీఓలు సువర్ణ, వీవీఎస్ శర్మ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

విస్తృత పర్యటన

సత్యసాయి శత జయంతి వేడుకల ఏర్పాట్లను మంత్రుల కమిటీ పరిశీలించింది. ఈ నెల 19న ప్రధాని పర్యటన నేపథ్యంలో హిల్ వ్యూ స్టేడియంలో భద్రత, సభ ఏర్పాట్ల గురించి అధికారులతో చర్చించింది. చిత్రావతి నది, హారతి ఘాట్, చిల్డ్రన్‌పార్క్, మార్కెట్ యార్డు, ప్రశాంతి నిలయం తదితర ప్రాంతాలను పరిశీలించింది.

సత్యసాయి శతజయంతి వేడుకలకు పట్టపర్తి సర్వాంగసుదరంగా ముస్తాబవుతోంది. ప్రశాంతి నిలయం, పుట్టపర్తి ప్రధాన రహదారులు, విద్యాసంస్థలు, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ విద్యుత్ కాంతులతో దగదగలాడుతున్నాయి. పట్టణం నుంచి ప్రశాంతి నిలయం రైల్వేస్టేషన్ వరకు 9 కి.మీ. మేర రంగు రంగుల విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. లేజర్ లైట్ల వెలుగులు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి.


ప్రశాంతి నిలయం వద్ద గృహ సముదాయాలకు విద్యుత్ వెలుగులు

పెద్దాస్పత్రిలో క్యాన్సర్ ఓపీ

సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రహ్మణ్యం


వైద్యులతో మాట్లాడుతున్న సూపరింటెండెంట్

అనంతపురం వైద్యం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, ఆదిలోనే వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రమణ్యం తెలిపారు. దీనికోసం పెద్దాస్పత్రిలో ఓపీ 22ను ఏర్పాటు చేసి, పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. తన కార్యాలయంలో ఆంకాలజీ, రేడియాలజీ, ఈఎన్‌టీ విభాగాల డాక్టర్లతో మంగళవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. మహిళల్లో గర్భసంచి, రొమ్ము క్యాన్సర్లు సాధారణస్థాయిలో బయట పడటంలేదని అన్నారు. వ్యాధి ముదిరాక గుర్తించినా ఫలితం లేకుండా పోతోందని అన్నారు. క్యాన్సర్‌ను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించేందుకు డాక్టర్లందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి మంగళ, బుధవారాల్లో ఓపీ 22లో డాక్టర్లు అందుబాటులో ఉండి, స్క్రీనింగ్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో రేడియాలజిస్ట్ డాక్టర్ మనోరంజన్‌రెడ్డి, ఆంకాలజిస్ట్ డాక్టర్ ప్రశాంతి, గైనకాలజిస్ట్ డాక్టర్ సుచిత్ర, ఈఎన్‌టీ హెచ్‌ఓడీ డాక్టర్ రాజేష్, నోడల్ ఆఫీసర్లు గీతాంజలి, యశోధలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేడు 9,954 గృహ ప్రవేశాలు

అనంతపురం కలెక్టరేట్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): జిల్లావ్యాప్తంగా బుధవారం 9,954 గృహ ప్రవేశాలు జరుగుతాయని కలెక్టర్ ఆనంద్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల గృహప్రవేశాలను అన్నమయ్య జిల్లా రాయచోటిలో ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం ప్రారంభిస్తారని తెలిపారు. ఇదే సమయంలో జిల్లాలో గృహప్రవేశాలు జరుగుతాయని అన్నారు. నియోజకవర్గస్థాయిలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. జిల్లా స్థాయి కార్యక్రమం గుత్తి పట్టణంలో జరుగుతుందని వెల్లడించారు.

చిత్రజ్యోతి
SINCE 1965

ధైర్యవంతుడి కథ



సందీప్‌కిషన్ కథానాయకుడిగా విజయ్ తనయుడు జేసన్ సంజయ్ ఓ చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. లైకా ప్రొడక్షన్స్ బేనర్‌పై సుభాస్కరన్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టైటిల్‌ను ఖరారు చేసి ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేశారు. 'సిగ్మా' అనేది చిత్ర టైటిల్. 'స్వతంత్ర, ధైర్యవంతమైన వ్యక్తిత్వం గల ఓ వ్యక్తి కథే ఇది. నిధి అన్వేషణ నేపథ్యంలో సాగుతుంది. అద్భుమైన టేకింగ్‌తో రూపొందుతున్న ఈ చిత్రం ప్రేక్షకులకు థ్రిల్లింగ్ అనుభూతిని ఇస్తుంది' అని పేర్కొన్నారు. ఒక్క పాట మినహా చిత్రీకరణ పూర్తయినట్లు తెలిపారు. వేసవిలో చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. ఈ చిత్రానికి ఎడిటర్: ప్రవీణ్ కేఎల్, సినిమాటోగ్రాఫర్: కృష్ణన్ వసంత్, సంగీతం: థమన్.ఎస్.

అబ్బాయిలు క్లాప్స్ కొడుతున్నారు



అనూ ఇమ్మాన్యుయేల్

'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమాలో నా పాత్ర కన్నా కథే నన్ను ఎక్కువగా ప్రభావితం చేసింది. ఈతరం అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించే మంచి చిత్రమిది. అందుకే హీరోయిన్ పాత్ర కాకపోయినా అంగీకరించాను. కొన్ని సన్నివేశాల్లో నా నటనకు అబ్బాయిలు క్లాప్స్ కొడుతుండడం సంతోషాన్నిస్తోంది' అని అనూ ఇమ్మాన్యుయేల్ అన్నారు. రష్మిక మందన్న లీడ్‌రోల్‌లో నటించిన చిత్రమిది. రాహుల్ రవీంద్రన్ దర్శకుడు. ఇటీవలే విడుదలై చక్కటి ఆదరణతో కొనసాగుతోంది. ఈ చిత్రంలో కీలక పాత్ర పోషించిన అనూ ఇమ్మాన్యుయేల్ మీడియాతో మాట్లాడారు. ఒక మంచి సినిమాలో భాగమవ్వాలనే ఈ చిత్రంలో నటించాను. ఈ సినిమాను మంచి హిట్‌గా నిలిపిన ప్రేక్షకులకు ధన్యవాదాలు. ఇందులో దుర్గ అనే పాత్రలో నటించాను. నా వ్యక్తిత్వానికి పూర్తి భిన్నంగా ఉండే పాత్ర కావడంతో ప్రేక్షకులు ఎలా స్పందిస్తారో అని కంగారు పడ్డాను. రాహుల్ నా పాత్రను ప్రత్యేక శ్రద్ధతో తీర్చిదిద్దారు. ఇకపై నటనకు ఆస్కారమున్న కథానాయికల పాత్రలే చేయాలనుకుంటున్నాను' అని ఆమె చెప్పారు.

కుమారి పాత్ర దక్కడం నా అదృష్టం



'కాంత' చిత్రంలో కుమారి పాత్ర చేయడం నా అదృష్టం. ఇది నా కెరీర్‌లో చాలా ప్రత్యేకమైన చిత్రం. రెగ్యులర్ హీరోయిన్ తరహాలో కాకుండా ఇందులో నటనా ప్రాధాన్యమైన పాత్ర దక్కింది' అని కథానాయిక భాగ్యశ్రీ బోర్సే అన్నారు. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించిన చిత్రమిది. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్‌తో కలసి రానా నిర్మించారు. ఈ నెల 14న విడుదలవుతోంది. ఈ సందర్భంగా సినిమా విశేషాలను భాగ్యశ్రీ బోర్సేమీడియాతో పంచుకున్నారు.

- కెరీర్ ఆరంభంలోనే నాకు కుమారి లాంటి మంచి పాత్ర దొరికినందుకు ఆనందంగా ఉంది.'కాంత' చిత్రంలో నటిగా నాకు సవాల్ విసిరే పాత్రను పోషించాను. 1960ల నాటి నేపథ్యం కావడంతో నా పాత్ర కోసం చాలా సన్నద్ధమవ్వాల్సి వచ్చింది. చాలా కష్టమనిపించింది. శ్రీదేవి, సావిత్రి నటించిన పాత సినిమాలు చూశాను. వారి నటన స్ఫూర్తిగా కుమారి పాత్రను నాదైన శైలిలో ఆవిష్కరించేందుకు ప్రయత్నించాను.
- నేను ఇండస్ట్రీలోకి వచ్చాక తొలిసారి విన్న కథ ఇదే. అయితే చిత్రీకరణలో జాప్యం వల్ల నేను నటించిన ఇతర చిత్రాలు ముందు విడుదలయ్యాయి. దుల్కర్ సల్మాన్, రానాతో నటించడం మరింత ఆనందాన్నిచ్చింది. దర్శకుడు సెల్వ నా పాత్రను తీర్చిదిద్దిన విధానం అద్భుతం.

మా నాన్న బతికే ఉన్నాడు..

-ఈషా డియోల్



బాలీవుడ్ నటుడు ధర్మేంద్ర మరణించారంటూ మంగళవారం వార్తలొచ్చాయి. వీటిని ఆయన కుమార్తె ఈషా డియోల్ ఖండించారు. ఆ వార్తలు అవాస్తవం అని తెలిపారు. తమ కుటుంబం చెప్పేవరకూ ఎలాంటి వదంతులు వ్యాప్తి చేయొద్దని కోరారు. ధర్మేంద్రకు ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆస్పత్రిలో చికిత్స జరుగుతోందని, ప్రస్తుతం ఆయన ఆరోగ్యం బాగానే ఉందన్నారు. ఈ మేరకు ఓ పోస్ట్ పెట్టారు. 'మా నాన్న క్షేమంగానే ఉన్నారు. మేము ప్రస్తుతం ప్రైవసీని కోరుకుంటున్నాం. ఆయన కోలుకోవాలని కోరుకున్నవారందరికీ కృతజ్ఞతలు' అని పేర్కొన్నారు.ఈ ఫేక్ వార్తలపై ధర్మేంద్ర సతీమణి హేమమాలిని స్పందించారు. 'చికిత్స పొందుతూ కోలుకుంటున్న వ్యక్తి గురించి ఇలాంటి వార్తలు రాయడం క్షమించరానిది. బాధ్యత గల మీడియా ఛానళ్లు ఇలాంటి తప్పుడు వార్తలని ఎలా ప్రచారం చేస్తాయి. ఇది అత్యంత అవమానకరమైన, నిర్లక్ష్యమైన చర్య' అని అసహనం వ్యక్తం చేశారు.

భారీ యాక్షన్ డ్రాప్‌లో




కొత్త తరహా కథాంశంతో తెరకెక్కిన క్రైమ్ థ్రిల్లర్ 'రాబందు'. జయశేఖర్ కల్లు దర్శకత్వంలో పులిజాల సురేశ్ నిర్మించారు. త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ నేటి సమాజంలో చర్చనీయాంశంగా మారిన కొన్ని అంశాల ఆధారంగా రాసుకున్న కథతో ఈ చిత్రాన్ని భారీ యాక్షన్ డ్రాప్‌లో తెరకెక్కించాం' అని చెప్పారు. 'చిత్ర నిర్మాణంలో రాజీ పడకుండా భారీ వ్యయంతో నిర్మించాం' అని నిర్మాత చెప్పారు.

నాన్‌స్టాప్ ఎంటర్‌టైన్‌మెంట్



రోడ్ ట్రిప్ నేపథ్యంలో తెరకెక్కిన చిత్రం గోపీ గాళ్ల గోవా ట్రిప్'. రోహిత్, శశి దర్శకత్వం వహించారు. సాయికుమార్, సీతారామరాజు, రమణారెడ్డి నిర్మించారు. అజిత్ మోహన్, రాజు శివరాత్రి తదితరులు కీలకపాత్రలు పోషించారు. ఈ నెల 14న విడుదలవుతోంది. మంగళవారం చిత్రబృందం ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది. ఈ సందర్భంగా రోహిత్ మాట్లాడుతూ'గతంలో మేము తెరకెక్కించిన లఘు చిత్రాలకు మంచి పేరు వచ్చింది. యువతకు చక్కని సందేశంతోపాటు నాన్‌స్టాప్ ఎంటర్‌టైన్‌మెంట్‌ను అందించాలనే లక్ష్యంతో ఈ చిత్రం చేశాం. హాలీవుడ్ తరహా మేకింగ్‌తో ఎంతో కష్టపడి తెరకెక్కించాం' అని చెప్పారు.'కథలో ఊహించని మలుపులు ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేస్తాయి, కొన్నాళ్లపాటు ప్రేక్షకులను వెంటాడే సినిమా ఇది. అన్ని విభాగాలు ఎంతో శ్రమకోర్చి పనిచేసి మంచి అవుట్‌పుట్‌ను రాబట్టాయి' అని నిర్మాతలు చెప్పారు.

ఆస్పత్రిలో చేరిన బాలీవుడ్ విలన్



బాలీవుడ్ సీనియర్ నటుడు, విలన్ పాత్రల పోషణలో తనకంటూ ఓ ప్రత్యేకత ఏర్పరచుకున్న ప్రేమ్ చోప్రా(92) అనారోగ్య కారణాలతో సోమవారం ముంబైలోని లీలావతి ఆస్పత్రిలో చేరారు. వైరల్ ఇన్‌ఫెక్షన్, వయసు రీత్యా వచ్చే ఇబ్బందుల వల్ల ప్రేమ్‌చోప్రా అస్వస్థతకు గురయ్యారనీ, త్వరలోనే ఆయన కోలుకుంటారనీ చికిత్స చేస్తున్న డాక్టర్లు చెప్పారు. 1960-70ల దశకంలో విలన్‌గా ఓ వెలుగు వెలిగారు ప్రేమ్‌చోప్రా. ఆరు పదుల తన నట జీవితంలో ఆయన 380 చిత్రాల్లో నటించారు. సంభాషణలు పలికే తీరు, ఎక్స్‌ప్రెషన్స్‌తో నటుడిగా తన ప్రత్యేకతను చాటుకున్న ప్రేమ్‌చోప్రా బాలీవుడ్‌లోని ప్రముఖ విలన్లలో ఒకరిగా వెలిగారు. 'ఓ కౌన్ థీ'(1954), 'ఉపాకర్(1967), దో రాస్తే (1969), 'కటీ పతంగ్'(1970), బాబీ (1973), దో అంజానే (1976), త్రిశూల్ (1978), దోస్తానా (1980) తదితర చిత్రాల్లో ప్రేమ్‌చోప్రా అభినయం ఇప్పటికీ గుర్తుంటుంది.

నాలుగు తరాల కథ ఇది

- అక్కినేని నాగార్జున



'నాకు పూర్వ జన్మల నేపథ్యంలో తీసిన సినిమాలు చాలా ఇష్టం. అదే సబ్జెక్టుతో వచ్చిన నాన్నగారి 'మూగ మనుసులు', నేను నటించిన 'జానకి రాముడు' సూపర్ హిట్ అయ్యాయి. 'గత వైభవం' కూడా నాలుగు తరాల కథ. ఈ సినిమా తీయడానికి ఎంత కష్టపడ్డారో ట్రైలర్ చూస్తొంటే అర్థమవుతోంది. సన్నివేశాలు అద్భుతంగా ఉన్నాయి. సినిమా పెద్ద బ్లాక్‌బస్టర్ కావాలి' అని హీరో నాగార్జున ఆకాంక్షించారు. ఎస్ఎస్ దుష్యంత్, ఆషికా రంగనాథ్ ప్రధాన పాత్రధారులుగా సింపుల్ సుని దర్శకత్వంలో తెరకెక్కించిన చిత్రం 'గత వైభవం'. సర్వెగర సిల్వర్ స్క్రీన్స్, సుని సినిమాస్ బేనర్లపై దీపక్ తిమ్మప్ప, సుని నిర్మించారు. సినిమా ఈనెల 14న విడుదలవుతున్న సందర్భంగా చిత్రబృందం ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి నాగార్జున ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరో దుష్యంత్ మాట్లాడుతూ 'నాలుగు జన్మలకు సంబంధించిన చిత్రమిది. స్క్రీన్‌ప్లే చాలా కొత్తగా ఉంటుంది' అని తెలిపారు. చిత్రదర్శకుడు సింపుల్ సుని మాట్లాడుతూ 'ఇదొక డిఫరెంట్ జానర్ సినిమా. అన్ని వ్యాపారాంశాలు ఉన్న ప్రయోగాత్మక చిత్రం. ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారనే నమ్మకం మాకుంది' అని అన్నారు.

సంతాన ప్రాప్తిరస్తు విజయం ఖాయం



విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా సంజీవ్ రెడ్డి తెరకెక్కించిన చిత్రం 'సంతాన ప్రాప్తిరస్తు' మధుర ఎంటర్‌టైన్‌మెంట్, నిర్వి ఆర్ట్స్ బేనర్‌పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మించారు. సినిమా ఈనెల 14న విడుదలవుతోంది. ఈ సందర్భంగా చిత్ర బృందం ప్రీ రిలీజ్ వేడుక నిర్వహించింది. దర్శకులు బాబీ, సందీప్ రాజ్, శైలేశ్ కొలను, బీవీఎస్ రవి, నిర్మాత లగడపాటి శ్రీధర్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాబీ మాట్లాడుతూ "సంతాన ప్రాప్తిరస్తు' ట్రైలర్ బాగుంది. ఇలాంటి సున్నిత కథాంశాన్ని అందరికీ నచ్చేలా చేప్పే ప్రయత్నం చేశారు. తప్పకుండా సినిమా మంచి విజయం సాధిస్తుంది' అని అన్నారు. సందీప్‌రాజ్ మాట్లాడుతూ 'నా తొలి సినిమాకు హీరోయిన్ చాందినీ. ఆమె ఒక సినిమా చేస్తుందంటే అందులో కంటెంట్ ఉంటుందనే పేరు తెచ్చుకున్నారు' అని అన్నారు. శైలేష్ కొలను మాట్లాడుతూ 'ఒక సున్నిత కథాంశంతో వినోదాన్ని కలిపి తీసిన చిత్రమిది. గతంలో ఇలాంటి సినిమాలు మంచి విజయం సాధించాయి. ఈ మూవీ కూడా పెద్ద హిట్ అవుతుంది' అని పేర్కొన్నారు. చిత్ర దర్శకుడు సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ 'సంతాన సమస్యలు ఉన్న వారు చికిత్స తీసుకోవచ్చు. కానీ అన్నీ బాగుండి లైఫ్ స్టయిల్ వల్ల సంతాన లేమితో బాధపడేవారి గురించి ఈ సినిమాలో చర్చించాం. మంచి ప్రేమ కథ, వినోదంతో పాటు గొప్ప సందేశమూ ఉంటుంది' అని వివరించారు. నిర్మాత మధుర శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ 'ఈ చిత్రంతో ఒక మంచి ప్రయత్నం చేశాం. విడుదలకు ముందు చిన్న చిత్రం గురించి చెప్పేందుకు ఏమీ ఉండదు, రిలీజ్ అయ్యాక అది సాధించే విజయాలకు అడ్డు ఉండదు' అని అన్నారు.

ముక్కోణపు ప్రేమకథ



గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కిన ఎమోషనల్ డ్రామా రేలుగుంట సూరి'. అనిల్ కుమార్ పల్లా దర్శకుడు. నాగార్జున పల్లా, ఆధ్యారెడ్డి, భావన నీలప్ హీరో హీరోయిన్లుగా నటించారు. సౌమ్యా చాందిని నిర్మించారు. ఈనెల 14న విడుదలవుతోంది. ఈ సందర్భంగా మంగళవారం చిత్రబృందం నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్లో అనిల్ కుమార్ మాట్లాడుతూ 'గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కిన ముక్కోణపు ప్రేమకథా చిత్రమిది. మాస్ అంశాలతో పాటు కట్టిపడేసే భావోద్వేగాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి' అని అన్నారు. వాస్తవ ఘటనల ఆధారంగా తెరకెక్కిన చిత్రమిది అని సౌమ్యా చాందిని తెలిపారు. తెలుగులో అరుదైన, అద్భుతమైన సినిమాగా 'రేలుగుంట సూరి' మిగిలిపోవడం ఖాయం అని నాగార్జున పల్లా చెప్పారు.

క్రైం కార్నర్

గాయపడిన విద్యార్థి మృతి


రామ్‌చరణ్ (ఫైల్)

గోరంట్ల, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థి రామ్‌చరణ్ (18) చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. మండలంలోని బూగానిపల్లికి చెందిన మద్దిలేటి కుమారుడు రామ్‌చరణ్ హిందూపురంలో బీటెక్ చదువుతున్నాడు. మల్లాపల్లి సమీపంలో హిందూపురం రహదారిపై నడుచుకుంటూ వెళ్తుండగా, ఈనెల 7న ఉదయం గోరంట్లకు చెందిన చంద్రాయుడు ద్విచక్రవాహనంతో ఢీకొట్టాడు. దీంతో తీవ్రంగా గాయపడిన రామ్‌చరణ్‌ను గోరంట్ల ఆసుపత్రి నుంచి హిందూపురం, బెంగళూరుకు తరలించి చికిత్స అందించారు. ఫలితం లేకపోవడంతో చివరకు రెండురోజుల కిందట అనంతపురం తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

ద్వంద్వ విధానాలతో కూటమి ప్రభుత్వం మోసం

● సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య

అనంతపురం/ప్రెస్‌క్లబ్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ద్వంద్వ విధానాలతో ప్రజలను మోసం చేస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య విమర్శించారు. అనంతపురంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికలకు ముందు సంపద సృష్టిస్తామని ప్రజలను నమ్మించిన చంద్రబాబు, ఇప్పుడా సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టే పనిలో నిమగ్నమయ్యారని అన్నారు. ఐదేళ్లల్లో 20 లక్షల ఉద్యోగాలను సృష్టిస్తామని హామీ ఇవ్వడంతోనే సరిపెట్టారని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ అంటూ కేంద్రానికి మద్దతిస్తున్న కూటమి ప్రభుత్వం, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ఎందుకు సాధించలేదని ప్రశ్నించారు. పోలవరం, అమరావతి పేరుతో వేల కోట్లు అప్పులు తీసుకొని రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రగా చేస్తున్నారని విమర్శించారు. అమరావతి పేరుతో భూదోపిడీకి తెరతీశారని ఆరోపించారు. నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు రెండేళ్లు కావస్తున్నా... అమలు చేయలేదని మండిపడ్డారు. మెడికల్ కాలేజీలను ప్రైవేట్‌పరం చేయడానికి చంద్రబాబు పూనుకోవడం దారుణమని అన్నారు. ఎర్రచందనం దొంగలనే జనసేనలో చేర్చుకుంటూ, ఎర్రచందనం స్మగ్లర్లను అణచివేస్తామని పవన్ కల్యాణ్ చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. దేశవ్యాప్తంగా దళిత, గిరిజన, మైనార్టీలపై దాడులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ పరిస్థితులను నిరసిస్తూ సామాజిక న్యాయం, ఆత్మగౌరవ పరిరక్షణ కోసం ఈనెల 18న రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, నిరసనలు చేపట్టాలని ఆ పార్టీ స్థానిక కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో పేర్కొన్నారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జగదీష్ మాట్లాడుతూ... మొక్కజొన్న పంట నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు, రుణమాఫీ, పంట నష్టపరిహారం, ఇన్‌పుట్ సబ్సిడీ, బీమా వెంటనే చెల్లించాలని కోరారు. రైతాంగ సమస్యలు పరిష్కరించకపోతే సీపీఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జాఫర్, నారాయణస్వామి, మల్లికార్జున, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఈశ్వరయ్య

రేపు ఆర్చరీ ఎంపిక పోటీలు

అనంతపురం క్లాక్‌టవర్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): జిల్లా ఆర్చరీ జూనియర్స్, సీనియర్స్ బాల, బాలికల ఎంపిక పోటీలు ఈనెల 13న ఆర్డీటీ స్టేడియంలో నిర్వహించనున్నట్లు జిల్లా ఆర్చరీ అసోసియేషన్ కార్యదర్శి శివకుమార్ తెలిపారు. 2005 జనవరి 1లోపు జన్మించిన వారు జూనియర్స్ కేటగిరీకి అర్హులన్నారు. అర్హతగల క్రీడాకారులు తగిన పత్రాలు, క్రీడా సామగ్రితో హాజరుకావాలన్నారు. వివరాలకు సెల్ నంబరు 9949279330ను సంప్రదించాలని కోరారు.

చీనీ, టమోటా ధరలు ఇలా..




అనంతపురం రూరల్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): అనంత వ్యవసాయ మార్కెట్లో మంగళవారం సీజనల్ చీనీకాయలు టన్ను గరిష్ఠంగా రూ.19,500తో అమ్ముడుపోయినట్లు మార్కెట్ ఎంపిక శ్రేణికార్యదర్శి, మార్కెటింగ్ శాఖ ఏడీ రాఘవేంద్రకుమార్ తెలిపారు. అలాగే కనిష్ఠంగా రూ.8వేలు, సరాసరి ధర రూ.15వేలు పలికాయన్నారు. అలాగే కక్కలపల్లి మార్కెట్లో టామోటాలు కిలో గరిష్ఠంగా రూ.28తో అమ్ముడుపోయినట్లు రాప్తాడు మార్కెట్ యార్డు కార్యదర్శి రూప్‌కుమార్ తెలిపారు. కనిష్ఠంగా రూ.12తో, సరసరిగా రూ.20తో విక్రయాలు జరిగాయన్నారు.

పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ

అనంతపురం న్యూటౌన్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): జడ్పీలోని జిల్లా పంచాయతీ వనరుల కేంద్రంలో మన పంచాయతీ.. మన పరిశుభ్రత కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి జిల్లాలోని ప్రతి మండలం నుంచి ఒక పంచాయతీ కార్యదర్శికి డీపీఆర్‌సీ రిసోర్స్ పర్సన్ ద్వారా శిక్షణ ఇప్పించారు. పంచాయతీల్లో పరిసరాల పరిశుభ్రతకు చేపట్టాల్సిన చర్యలను వివరించారు. శిక్షణలో డీపీఆర్‌సీ జిల్లా కో-ఆర్డినేటర్ సౌజన్య, ట్రైనింగ్ మేనేజర్ నిర్మల్ దాస్, డీపీఎం అబ్దుల్ పాల్గొన్నారు.

పశుకిసాన్ క్రెడిట్ కార్డుల జారీకి చర్యలు తీసుకోండి

- జేడీ ప్రేమ్‌చంద్

అనంతపురం అర్బన్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : పాడి రైతులకు పశుకిసాన్ క్రెడిట్ కార్డుల జారీకి ప్రత్యేక చొరవ చూపాలని పశుసంవర్ధక శాఖ జేడీ ప్రేమ్‌చంద్ ఆదేశించారు. స్థానిక పశుసంవర్థక శాఖ అనంతపురం డివిజన్ కార్యాలయంలో డివిజన్ స్థాయి సమీక్షా సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. పశుకిసాన్ క్రెడిట్ కలిగిన రైతులకు పశుపోషణ కోసం బ్యాంక్‌లు రుణం మంజూరు చేస్తాయన్నారు. పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అంతరిక్ష విజ్ఞాన సదస్సులో జిల్లా విద్యార్థులు

కొత్తచెరువు, నవంబరు11(ఆంధ్రజ్యోతి): దేశరాజధాని ఢిల్లీలో ఈనెల 6 నుంచి 8తేదీ వరకు జరిగిన అంతరిక్ష విజ్ఞాన సదస్సుకు జిల్లా విద్యార్థులు ఇద్దరు హాజరైనట్లు డీఈఓ క్రిష్టప్ప మంగళవారం తెలిపారు. లేపాక్షి మండలం శిరివరం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 9వతరగతి విద్యార్థి రూపిక, గోరంట్ల మండలం కొడేవాండ్లపల్లి ఉన్నతపాఠశాలకు చెందిన 9వతరగతి విద్యార్థిని వనజ జిల్లా నుంచి పాల్గొన్నారన్నారు. రాష్ట్రం నుంచి 52 మంది విద్యార్థినులు ఈ సదస్సులో పాల్గొన్నారని అయితే మన జిల్లానుంచి ఇద్దరు ఎంపిక కావడం హర్షనీయమన్నారు. వీరు నెహ్రూ ప్లానిటోరియం, అంతరిక్ష విద్యాలయం, రాష్ట్రపతి భవన్, జాతీయ సైన్స్ మ్యూజియం, రష్యన్ ఎంబసీలను సందర్శించినట్లు జిల్లా సైన్స్ అధికారి తనూజ్ కుమార్ తెలిపారు.


విద్యార్థినులను అభినందిస్తున్న డీఈఓ కిష్టప్ప

అందరికీ ఉపాధి.. ప్రభుత్వ లక్ష్యం

● ఎంపీ అంబికా, ఎమ్మెల్యే దగ్గుపాటి
● ఎంపీ, ఎమ్మెల్యే ఫౌండేషన్ల ఆధ్వర్యంలో జాబ్‌మేళా


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

అనంతపురం క్రైం, నవంబరు11(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ పేర్కొన్నారు. రుద్రంపేట వాల్మీకి భవన్‌లో మంగళవారం అంబికా, దగ్గుపాటి ఫౌండేషన్ల ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. హోసూరుకు చెందిన టాటా ఎలక్ట్రానిక్స్ కంపెనీ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఎంపీ మాట్లాడుతూ....అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువత, మహిళలకు ఉద్యోగావకాశాలు కల్పించడం కోసం తరచూ జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువతకు ఉపాధి కల్పించి వారి భవిష్యత్తు భద్రత కోసం తమ ఫౌండేషన్ కృషి చేస్తోందన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ చదువుకున్న ప్రతి ఒక్కరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యం అన్నారు. గతంలో ఆర్ట్స్ కాలేజ్‌లో జాబ్ మేళా ద్వారా 3 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. వచ్చే జనవరిలో 100 కంపెనీలతో జాబ్ మేళా నిర్వహిస్తామన్నారు. జాబ్ మేళాకు 300 మంది నమోదు చేసుకోగా...150 మంది ప్రత్యక్షంగా హాజరయ్యారు. వీరిలో 82 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఎంపీ అంబికా తెలిపారు. ఎంపికైన వారికి ఎంపీ అంబికా, ఆయన కుమారుడి చేతుల మీదుగా నియామకపత్రాలు అందించారు. కార్యక్రమంలో అంబికా వీక్షిత్, మాజీ మేయర్ స్వరూప, కంపెనీ ప్రతినిధులు ప్రవీణ్, రామ్‌కుమార్, టీడీపీ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

25 నుంచి నీటి విడుదల

● హెచ్చెల్సీ ఎస్ఈ సుధాకర్‌రావు


ఇంజనీర్లతో చర్చిస్తున్న హెచ్చెల్సీ ఎస్ఈ సుధాకర్ రావు

అనంతపురం క్లాక్‌టవర్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): పీఏబీఆర్ కుడి కాలువకు ఈనెల 25 నుంచి నీటి విడుదల చేస్తామని హెచ్చెల్సీ ఎస్ఈ సుధాకర్‌రావు తెలిపారు. పీఏబీఆర్ కుడికాలువకు నీటి విడుదల, గేట్ల రిపేరీ, పిచ్చిమొక్కల తొలగింపుపై మంగళవారం తన కార్యాలయంలో ఆయన ఇంజనీర్లతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ ఐఏబీలో తీర్మానించిన ప్రకారం ఈనెల 15న పీఏబీఆర్ కుడికాలువకు నీటి విడుదల చేయాల్సి ఉండగా, పలు కారణాలతో వాయిదా వేశామన్నారు. పీఏబీఆర్ గేట్ల రిపేరి కోసం పంపిన ప్రతిపాదనలను ఆమోదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రూ.29లక్షల నిధులు మంజూరు చేసిందన్నారు. దీంతో గేట్ల రిపేరితో పాటు పీఏబీఆర్ నుంచి కుడి కాలవ 25కిలోమీటరు వరకు మొదటి విడతలో పిచ్చిమొక్కల (జంగిల్ క్లియరెన్స్) తొలగింపు పూర్తి చేస్తామన్నారు. తరువాత నీటి విడుదల చేస్తామన్నారు. ఇప్పటికే రైతులు చేసిన వినతి మేరకు 49 చెరువులకు నీరు నింపడంపై సాధ్యాసాధ్యాలపై సమీక్షిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో హెచ్చెల్సీ డిప్యూటీ ఎస్ఈ పెంచలయ్య, డీసీ డివిజన్ ఈఈ వెంకటేశ్వర్లు, డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే శాఖలో సమన్వయం అవసరం

డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా


పోటీలను ప్రారంభిస్తున్న డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా

గుంతకల్లు, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): డివిజనల్ రైల్వేలోని వివిధ విభాగాల మధ్య సమన్వయం అవసరమని, అప్పుడే మెరుగైన సేవలను అందించగలమని డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక రైల్వే గ్రౌండులో రైల్వే ఇంటర్ డిపార్టుమెంటల్ స్పోర్ట్స్ మీట్‌ను డీఆర్ఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వేలో ఉన్న వివిధ శాఖల మధ్య సమన్వయం సాధించడం ద్వారా ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించవచ్చన్నారు. అది సాధించడానికి ఇంటర్ డిపార్టుమెంటల్ క్రీడలు దోహదపడతాయన్నారు. 15వ తేదీ వరకూ నిర్వహించనున్న ఆటల పోటీలను ఉద్యోగులు క్రీడాస్ఫూర్తితో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. క్రీడా కాగడాను వెలిగించిన డీఆర్ఎం ఆటలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఏడీఆర్ఎం సుధాకర్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో లైఫ్ సర్టిఫికెట్లను సమర్పించండి

రైల్వే పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్లను ఆన్‌లైన్ ద్వారా సులభంగా సమర్పించవచ్చని డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్‌లో పెన్షనర్ల లైఫ్ సర్టిఫికెట్ల సమర్పణపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్ఎం మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో డిజిటల్ సర్టిఫికెట్లను సమర్పించే విధానాన్ని వివరించారు. కేవలం నిమిషంలోపే సెల్‌ఫోన్ ద్వారా పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్లను దాఖలు చేయవచ్చని వివరించారు. కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ పెన్షనర్ల సంఘ డివిజనల్ అధ్యక్షుడు మస్తాన్ వలి, ఏఐఆర్ఆర్ఎఫ్ డివిజనల్ అధ్యక్షుడు బీ సుంకప్ప, పింఛనుదారులు పాల్గొన్నారు.

టీడీపీ, వైసీపీ కార్యకర్తల ఘర్షణ

శింగనమల, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని నిదనవాడ గ్రామంలో రస్తా, ఇంటి విషయంగా టీడీపీ, వైసీపీ కార్యకర్తల మధ్య మంగళవారం జరిగిన ఘర్షణలో ఇరువర్గాలకు చెందిన 8 మంది గాయపడ్డారు. పోలీసులు తెలిపిన మేరకు నిదనవాడ గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు సత్యనారాయణరెడ్డి, పెద్దిరెడ్డికి టీడీపీ చెందిన రామకృష్ణారెడ్డి, ధనుంజయరెడ్డికి మిడ్‌పెన్నార్ ఐదో దక్షిణ కాలువపై పొలాలకు వెళ్లే రస్తా విషయంగా పలు మార్లు గొడవలు జరిగాయి. ఈ వివాదం కోర్టులో ఉంది. ఈనేపథ్యంలో సత్యనారాయణరెడ్డి సమీప బంధువుల ఇంటిని రామకృష్ణారెడ్డి కొనుగోలు చేయడంతో ఆ విషయంగా కూడా వివాదం రేగింది. మంగళవారం ఉదయం కాలువ రస్తా, ఇంటి విషయంగా మరోసారి గొడవ జరిగింది. పరస్పరం దాడులకు దిగడంతో వైసీపీ చెందిన సత్యనారాయణరెడ్డి, ప్రేమనాథ్‌రెడ్డి, పెద్దిరెడ్డి, రామకృష్ణారెడ్డి, టీడీపీకి చెందిన రామకృష్ణారెడ్డి, ధనుంజయరెడ్డి, పెద్దిరెడ్డి, నరేష్‌రెడ్డి గాయపడ్డారు. ఇరువర్గాల వారు అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. దీనిపై శింగనమల ఎస్ఐ విజయ్‌కుమార్‌ను వివరణ కోరగా నిదనవాడ గ్రామంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగినది వాస్తవమేనన్నారు. ఇరువర్గాల పైన కేసు నమోదు చేస్తామన్నారు.

వికటించిన వైద్యం.. ఆర్ఎంపీతో వాగ్వాదం

యాడికి, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): ఆర్ఎంపీ వైద్యం వికటించడంతో బాధితుడు బంధువులతో కలిసి నిలదీసిన సంఘటన మంగళవారం యాడికిలో జరిగింది. వివరాలు ఇలా.. మూడునెలల కిందట నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం కౌలుపల్లె గ్రామానికి చెందిన రామచంద్రారెడ్డి మోకాళ్ల నొప్పులతో బాధపడుతూ యాడికిలో ఓ ఆర్ఎంపీని సంప్రదించాడు. మోకాళ్ల నొప్పుల నివారణకు ఇంజక్షన్లు వేయించుకున్నాడు. అవి వికటించి కాళ్లు వాపులు వచ్చి నడవలేనిస్థితికి చేరుకున్నాడు. అనంతపురంలో వైద్యులను సంప్రదించగా మోకాళ్ల నొప్పుల ఇంజక్షన్లు వికటించాయని చెప్పారన్నారు. ఆర్ఎంపీ వైద్యంతోనే తనకు ఇలా జరిగిందని రామచంద్రారెడ్డి తన బంధువులతో వచ్చి చికిత్స చేసిన వ్యక్తిని నిలదీశాడు. బాధితుడి బంధవులు, చికిత్స చేసిన ఆర్ఎంపీకి వాగ్వాదం జరిగింది. చివరికి బాధితుడికి రూ.40వేలు పరిహారం ఇచ్చేలా పంచాయితీ చేసుకున్నారు.

నలుగురికి డీసీటీఓలుగా ఉద్యోగోన్నతి

అనంతపురం కలెక్టరేట్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): పన్నుల శాఖలో నలుగురు ఏసీటీఓలకు డీసీటీఓలుగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ బదిలీ చేశారు. తాడిపత్రిలో పనిచేస్తున్న జిలాన్‌బాషాను చిత్తూరుకు, హిందూపురంలో పనిచేస్తున్న పోతులయ్యను పులివెందులకు, విజయలక్ష్మిని చిత్తూరుకు, అనిల్‌ను అనంతపురం -2కు బదిలీ చేశారు.

ఏడీఏ సనావుల్లాపై ఆర్టికల్ ఆఫ్ చార్జెస్



అనంతపురం అర్బన్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): కణేకల్లు ఫామ్‌లో ఏడీఏగా పనిచేస్తున్న సమయంలో సనావుల్లాపై వచ్చిన ఆరోపణలపై ప్రభుత్వం మంగళవారం ఆర్టికల్ ఆఫ్ చార్జెస్ జారీ చేసింది. ప్రస్తుతం ఆయన శ్రీసత్యసాయి జిల్లాలో కదిరి ఏడీఏగా విధులు నిర్వర్తిస్తున్నారు. కణేకల్లు ఫామ్‌లో ఏడీఏగా పని చేసిన సమయంలో వచ్చిన ఆరోపణలపై వ్యవసాయ శాఖ కమిషనరేట్ ఉన్నతాధికారులతో పలు దఫాలుగా విచారణ చేయించారు. ఆర్టికల్ ఆఫ్ చార్జెస్ ఉత్తర్వులు అందిన పది రోజుల్లో వివరణ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఫామ్‌లో పండించిన వరి అమ్మకాల్లో అవకతవకలకు పాల్పడ్డారన్న ఆరోపణలున్నట్లు పేర్కొన్నారు. స్థానిక రైతులు, కార్మికులకు రూ.40.82 లక్షలకుపైగా డబ్బులు చెల్లించలేదని అప్పట్లో స్పందన కార్యక్రమంలో బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఏడీఏ సనావుల్లాపై క్రమశిక్షణ చర్యలు తీసుకునేందుకు ఆర్టికల్ ఆఫ్ చార్జెస్ జారీ చేశారు. కణేకల్లు ఫామ్‌లో సనావుల్లా ఏడీఏగా పనిచేస్తున్న సమయంలో జేడీఏలుగా పనిచేసిన చంద్రానాయక్, రామకృష్ణలను సాక్షులుగా పరిగణిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

15 రోజుల్లో సరిహద్దు సర్వే నివేదిక

డైరెక్టర్ ఆఫ్ ల్యాండ్స్, రికార్డ్స్ కూర్మనాథ్


సర్వే రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

డీ.హీరేహాళ్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మైనింగ్ కంపెనీల సరిహద్దులపై సర్వేకు సంబంధించిన నివేదికను 15 రోజుల్లో పూర్తి చేస్తామని డైరెక్టర్ ఆఫ్ ల్యాండ్స్ అండ్ రికార్డ్స్ కూర్మనాథ్ మంగళవారం పేర్కొన్నారు. వివిధ శాఖల అధికారులతో కలిసి బీఐకేపీ, ఓఎంసీ, వైఎం, అంతర్‌గంగా తదితర మైనింగ్ కంపెనీల మైనింగ్ ప్రాంతాలను ఆయన పరిశీలించారు. అక్కడ జరిగిన మైనింగ్‌కు సంబంధించి అధికారులతో ఆరా తీశారు. సర్వే ప్రక్రియను మరింత వేగవంతం చేసి సుప్రీంకోర్టుకు నివేదికను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇక్కడ అక్రమ మైనింగ్ జరిగిందని సుప్రీంకోర్టుకు అనేక ఫిర్యాదులు అందయన్నారు. దీంతో వీటిపై నిజాలు నిగ్గు తేల్చేందుకు సుప్రీంకోర్టు దులియా కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. అందులో సభ్యుడైన తాను సుప్రీం కోర్టు ఆదేశాల్లో భాగంగా క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి వచ్చినట్లు తెలిపారు. వచ్చే 15 రోజుల్లో సర్వే ప్రక్రియను పూర్తి చేసి నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పిస్తామన్నారు. ఆయన వెంట వెంకటేశ్వరరావు ఆర్‌జేడీ కర్నూల్, నిత్యానంద్ సర్వే ఆఫ్ ఇండియా ప్రతినిధి, శ్రీనివాస్‌చౌదరి డిప్యూటీ డైరెక్టర్ మైన్స్ అండ్ జియాలజీ, సర్వేయర్ రవితేజ ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఐక్య పోరాటాలతోనే హక్కుల సాధన

● రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఉమామహేశ్వరరావు
● ఘనంగా సివిల్ సప్లయ్స్ హమాలీ యూనియన్ రాష్ట్ర మహాసభ


ప్రసంగిస్తున్న ఉమామహేశ్వరరావు

అనంతపురం టౌన్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): హక్కుల సాధన, సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలే మార్గమని సివిల్ సప్లయ్స్ హమాలీ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఉమామహేశ్వరరావు అన్నారు. యూనియన్ రాష్ట్ర ఐదో మహాసభలను నగరంలోని గణేనాయక్ భవన్‌లో మంగళవారం నిర్వహించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్. కృష్ణ అధ్యక్షత వహించారు. తొలుత అమరులకు సంతాపాన్ని ప్రకటించారు. అనంతరం ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయని అన్నారు. కార్మికలోకం ఐకమత్యంతో పోరాడి హక్కులను సాధించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల పట్ల పాలక ప్రభుత్వాలు చిన్నచూపు చూడడం అన్యాయమనిసీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులు అన్నారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉదయ భాస్కర్ రావు, జిల్లా గౌరవాధ్యక్షుడు ఆర్‌పీ నాయుడు, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్ పాల్గొన్నారు.

రాష్ట్ర కమిటీ ఎన్నిక

ఏపీ సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ రాష్ట్ర కమిటీ 25 మందితో ఎన్నికైంది. రాష్ట్ర గౌరవాధ్యక్షుడిగా ఉమామహేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షుడిగా ఆర్.కృష్ణ, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసరావు, జొన్నలగడ్డ కృష్ణ, శేఖర్, రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉదయభాస్కర్‌రావు, రాష్ట్ర కార్యదర్శులుగా రత్నరాజు, బి.రమేష్, నాగరాజు, శ్యామ్, రమేష్, కోశాధికారిగా ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులుగా శంకర్, ఈశ్వర్, వీర్రాజు, గోపాలరావు, రాజు, శ్రీనివాస్, నరేష్, వెంకటేష్, దాదాపీరా, రాంబాబు, గోపాల్‌ను ఎన్నుకున్నారు.

విద్యార్థులను తీర్చిదిద్దడంలో అధ్యాపకులదే కీలక పాత్ర

● జేఎన్‌టీయూఏ వీసీ సుదర్శనరావు
● ఘనంగా యూనివర్సిటీ అవార్డుల ప్రదానోత్సవం


అవార్డులు పొందిన బోధన, బోధనేతర సిబ్బందితో వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య తదితరులు

అనంతపురంరూరల్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): విద్యార్థులను బాధ్యతయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో అధ్యాపకులదే కీలక పాత్ర అని జేఎన్‌టీయూఏ వైస్ చాన్సలర్ సుదర్శనరావు అన్నారు. మంగళవారం జేఎన్‌టీయూఏలో యూనివర్సిటీ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి వైస్ చాన్సలర్ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య, ఓఎస్‌డీటూ వీసీ ఆచార్య దేవన్న హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం వీసీ సుదర్శనరావు మాట్లాడుతూ యూనివర్సిటీ పరిధిలోని అటానమస్, ప్రైవేట్ కళాశాల టీచర్లకు, ప్రిన్సిపాళ్లకు, యూనివర్సిటీ ఉమెన్స్, కో ఆర్డినేటర్స్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్, వలంటీర్స్ పేటెంట్స్, యూనివర్సిటీ టీచర్స్‌కు అవార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు. సమసమాజ నిర్మాణానికి అధ్యాపకులు మూల స్తంభాలన్నారు. ప్రైవేట్ కళాశాల అధ్యాపకులు వారు సాధించిన అవార్డులు, పేటెంట్స్ గురించి వర్సిటీకి సమాచారం ఇవ్వాలన్నారు. ముఖ్యంగా అధ్యాపకులు తమ దగ్గరున్న సమాచారాన్ని వర్సిటీకి అందించాలన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వసుంధర, యూనివర్సిటీ డైరెక్టర్లు, కళాశాల హెచ్ఓడీలు, సీనియర్ ఆచార్యులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

యూనివర్సిటీ బెస్ట్ టీచర్స్ (అటానామస్ కళాశాల)

హరినాథ్(వేము ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ చిత్తూరు), ఉమామహేశ్వరీ (శ్రీనివాస ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ చిత్తూరు), ఫార్మాసూటికల్ సైన్సు..మాధవిత (శ్రీవెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఫార్మసీ నెల్లూరు), హరనాథ్, రాఘవేంద్ర ఫార్మాసూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్ అనంతపురం, యూనివర్సిటీ ప్రిన్సిపాళ్లు..స్వర్ణలత (అన్నమాచార్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, అన్నమయ్య జిల్లా), యూనివర్సిటీ బెస్ట్ ఫిజికల్ డైరెక్టర్ వెంకటేష్(రాజీవ్ గాంధీ మెమోరియల్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల నంద్యాల), బెస్ట్ ఉమెన్ కోఆర్డినేటర్స్ వినత (ఎస్ఆర్ఐటీ, అనంతపురం), రేణుకాదేవి(వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, తిరుపతి), ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ మమత (జేఎన్‌టీయూఏ, అనంతపురం), మురళీకృష్ణ (గీతాంజలి ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్సు అండ్ టెక్నాలజీ నెల్లూరు), వలంటీర్లు వెంకటేష్‌నాయక్ జేఎన్‌టీయూఏ అనంతపురం, సందీప్‌కుమార్‌రెడ్డి అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాల అనంతపురం.

30 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న టీచర్లు

సుదర్శనరావు సివిల్ ఇంజనీరింగ్ విభాగం, ఇన్‌చార్జ్ ఉపకులపతి జేఎన్‌టీయూఏ, భానుమూర్తి సివిల్ ఇంజనీరింగ్ జేఎన్‌టీయూఏ, ఆచార్య చంద్రశేఖర్ కెమిస్ట్రీ విభాగం జేఎన్‌టీయూఏ, విజయకుమార్ ఈఈఈ విభాగం, జేఎన్‌టీయూఏ, ఆనందరావు, సీఎస్ఈ విభాగం, రంగజనార్దన మెకానికల్ విభాగం, కలికిరి, ఆచార్య దేవన్న, కెమిస్ట్రీ విభాగం, జేఎన్‌టీయూఏ, సత్యనారాయణ కెమికల్ విభాగం, జేఎన్‌టీయూఏ, కృష్ణయ్య, సివిల్ విభాగం రిజిస్ట్రార్ జేఎన్‌టీయూఏ,

స్టేట్ బెస్ట్ టీచర్లు

ఆచార్య చెన్నారెడ్డి, సీఎస్ఈ ఇంజనీరింగ్ విభాగం, వైశాలి ఘోర్పడే సివిల్ విభాగం, జేఎన్‌టీయూఏ, దిలీప్‌కుమార్ కెమికల్ విభాగం, జేఎన్‌టీయూఏ, ఈశ్వర్‌రెడ్డి సీఎస్ఈ విభాగం, ఓంప్రకాష్ మెకానికల్ విభాగం, శారద కెమికల్ ఇంజనీరింగ్ విభాగం జేఎన్‌టీయూఏతోపాటు మరో 30మందికి యూనివర్సిటీ పేటెంట్స్ అవార్డులు అందజేశారు.

న్యూస్ బాక్స్

మరమ్మతులు వాయిదా: కమిషనర్

ధర్మవరం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): ముందుగా ప్రకటించిన ప్రకారం పట్టణంలోని తిక్కస్వామినగర్ వద్ద ఉన్న ఫిల్టరేషన్ ప్లాంటులో మంగళ, బుధ, గురువారాల్లో జరగాల్సిన మరమ్మతుల పనులను వాయిదా వేసినట్టు కమిషనర్ మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ సాయికృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిల్టరేషన్ ప్లాంటులో షార్ట్ సర్క్యూట్ వల్ల అక్కడ ఉన్న ట్రాన్స్‌పార్మర్, కేబుల్ పూర్తిగా కాలిపోయిందని కమిషనర్ పేర్కొన్నారు. ఈ నెలాఖరులో తేదీలను ప్రకటిస్తామని, అంతవరకు పట్టణంలో నీటి సరఫరాలో అంతరాయం ఉండదని ఆయన తెలిపారు.

నేడు, రేపు న్యాయవాదుల విధుల బహిష్కరణ

కదిరిలీగల్, నవంబరు11(ఆంధ్రజ్యోతి): చిత్తూరు జిల్లా పుత్తూరుకు చెందిన న్యాయవాది రాజశేఖర్‌పై హత్యాయత్నం ఘటనకు నిరసన గా కదిరి న్యాయవాదులు బుధ, గురువారాల్లో రెండు రోజుల పాటు కోర్టు విధులను బహిష్కరించేందుకు నిర్ణయించారు. వారు మంగళవారం పట్టణంలోని న్యాయవాదుల సంఘం కార్యాలయంలో ఆ సంఘం అధ్యక్షుడు చౌడప్ప అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించి తీర్మానం ఆమోదించారు. తీర్మానపు కాపీలను స్థానిక కోర్టుకు న్యాయాధికారికి అందజేసి సహకరించాలని కోరారు.

బోధనేతర పనుల ఒత్తిడి వద్దు: ఫ్యాప్టో

నంబులపూలకుంట, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం బోధనేతర పనులు చేయాలంటూ అధికారులు, ఉపాధ్యాయులపై ఒత్తిడి చేయడం సరికాదని ఫ్యాప్టో నాయకులు హరికుమార్‌రెడ్డి, గౌస్‌లాజం పేర్కొన్నారు. వారు మంగళవారం మండలకేంద్రంలో మాట్లాడుతూ బోధనేతర కార్యక్రమాలు నిత్యకృత్యమై ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇదివరకే బోధనేతర కార్యక్రమాలను బహిష్కరిస్తున్నామని కలెక్టర్, విద్యాధికారులకు గతనెల 10న వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. ఉన్నతాధికారులు ఒత్తిడిని మానకపోతే ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు.

ప్రభుత్వ భూముల ఆక్రమణపై విచారణ

తనకల్లు, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మండలపరిధిలోని బొంతపల్లి రెవెన్యూ గ్రామం సర్వే నంబరు 183లో ఉన్న రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని అన్నమయ్యజిల్లా మొలకల చెరువుకు చెందిన బొంతల శారద కుటుంబ సభ్యులు ఆక్రమించారంటూ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ తోపు పారేసు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై తహసీల్దార్ షాబుద్దీన్, వీఆర్‌ఓ ఆంజనేయులు మంగళవారం అక్కడికి వెళ్లి పరిశీలించారు. ఈనెల 14న సంబంధిత రికార్డులతో హాజరుకావాలని మొలకలచెరువుకు చెందిన బొంతల శారదకు నోటీసులు జారీ చేశారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ హెచ్చరించారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

బత్తలపల్లి, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని జక్కంపూటి వెంకటేశు బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం కంటి వైద్యనిపుణులు ఉరుకుందప్ప 253 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో ఎనిమిది మందికి కంటి అద్దాలు అవసరమని, వారికి త్వరలో ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు .ఒక విద్యార్థిని అనంతపురం జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేసినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

లారీ బోల్తా... డ్రైవర్ మృతి

నల్లచెరువు, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని దేవరింటిపల్లి సమీపంలోని మంగళవారం రాత్రి లారీ బోల్తాపడి ఓ వ్యక్తి మృతి చెందాడు. కడపజిల్లా ప్రొద్దుటూరు సమీపంలోని సోమిరెడ్డిపల్లికి చెందిన సుబ్బరాయుడు తన కొడుకు సుబ్బరాయుడుతో కలిసి లారీలో వడ్లు(వరి) లోడ్ వేసుకుని బంగారుపాళ్యం వెళ్లాడు. అక్కడ అన్‌లోడ్ చేసి తిరిగి వస్తుండగా దేవరింటిపల్లి వద్ద ఆదర్శ పాఠశాల సమీపంలో డివైడర్ను ఢీకొని లారీ బోల్తా పడింది. డ్రైవర్ సుబ్బరాయుడు(50) అక్కడికక్కడే మృతిచెందాడు. కొడుకు సుబ్బరాయుడికి స్వల్పగాయాలయ్యాయి. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మగ్బూల్ బాషా తెలిపారు.

ఉచిత పశువైద్య శిబిరం

ముదిగుబ్బ, నవంబరు, 11(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని సానేవారిపల్లిలో మంగళవారం పశువులలో గర్భకోశ వ్యాధులకు సంబంధించి ఉచిత చికిత్సా శిబిరాన్ని మంగళ వారం నిర్వహించారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా పశువులలో వచ్చు గర్భకోశ వ్యాధులకు ఉచితంగా చికిత్సలు అందించారు. జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్య నిర్వహణ అధికారి డాక్టర్ వెంకటేశులు పాల్గొన్నారు.

హత్యకేసులో నిందితుల అరెస్ట్

ధర్మవరం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వైఎస్ఆర్ కాలనీలో ఆదివారం జరిగిన మాలిన్‌బాషా హత్య కేసులో ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్టు టూటౌన్ సీఐ రెడ్డప్ప తెలిపారు. స్థానిక టూటౌన్ పోలీసు స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన అరెస్టు వివరాలు వెల్లడించారు. వైఎస్ఆర్ కాలనీకి చెందినషేక్ మాలిన్‌బాషా తన భార్య రాధ అలియాస్ రమీజా కొన్ని నెలలుగా గొడవ పడుతుండే వారు. వారం రోజుల క్రితం అతడు భార్య రమీజాతో గొడవ పెట్టుకుని చాకుతో తీవ్రంగా గాయపరిచాడు. ఈ విషయాన్ని రమీజా తన పుట్టింటికి వెళ్లి తమ్ముడు జనార్దన్‌కు తెలిపింది. జనార్దన్ ఆగ్రహంతో మాలిన్‌బాషాను చంపాలని పథకం వేశాడు. తన స్నేహితులైన మనోజ్‌కుమార్, దాసరి ఆనంద్, ఇర్ఫాన్, లోకేశ్‌తో కలిసి మాలిన్‌బాషా ఈ నెల 9న ఇంటి వద్దకు వెళ్లారు. అతడిని ఇంట్లో నుంచి బయటకు ఈడ్చుకుని వచ్చి దాడిచేశారు. అక్కడే ఉన్న పూలకుండిని జనార్దన్ మాలిన్‌బాషా తలపై బాదగా అతడు అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ కేసులోని ఐదుగురు నిందితులు కదిరిగేటు, వైఎస్ఆర్ కాలనీ వద్ద ఉన్నట్టు సమాచారం రావడంతో అక్కడికి సిబ్బందితో వెళ్లి వారిని అరెస్టు చేసినట్టు సీఐ తెలిపారు. ఈ అరెస్టులో ఎస్ఐ వెంకటరాముడు, సిబ్బంది పాల్గొన్నారు.

సాగులో మెలకువలు పాటించాలి: ఏడీఏ



రైతులకు సూచనలిస్తున్న ఏడీఏ సనావుల్లా

గాండ్లపెంట, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ పంటలు సాగు చేసే రైతులు మెలకువలు పాటిస్తే దిగుబడులు పొందవచ్చని ఏడీఏ సనావుల్లా రైతులకు తెలిపారు. ఆయన మంగళవారం మండలపరిధిలోని మల్లమీదపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వరిపంటలో దోమపోటు, తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు. ప్రత్యామ్నాయ పంటలైన ఉలవలను 80శాతం సబ్సిడీతో రైతు సేవా కేంద్రాలలో త్వరలోనే పంపిణీ చేస్తామన్నారు. అలాగే 50 కిలోల జిప్సంను రూ.195తో ఒక్కొక్క పాసు పాసుపుస్తకానికి నాలుగు బస్తాలు ఇస్తామని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి షాదాబ్, వీఎస్ఏ మనోహర్, ఎంపీఈఓ అశ్వినీ, ఆత్మ ఎస్ఎంఎస్ మౌనిక, రైతులు పాల్గొన్నారు.

● తాడిమర్రి: మండలంలో ఖరీఫ్ కింద సాగుచేసిన కందిపంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏడీఏ లక్ష్మానాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని నిడిగల్లు, మద్దెలచెరువు, పెద్దకోట్ల గ్రామాలలో కందిపంటను పరిశీలించి తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. ఏఈఓ వైష్ణవి, ఆర్ఎస్‌కే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

దిష్టిబొమ్మల్లా కియోస్క్ యంత్రాలు

● రూ.లక్షల్లో ప్రభుత్వ ధనం వృథా



ఓబుళదేవరచెరువు, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): పంటల సాగులో రైతుల సౌలభ్యం కోసం గత వైసీపీ ప్రభుత్వం అప్పటి రైతు భరోసా కేంద్రాలలో(రైతు సేవా కేంద్రాలు) కియోస్క్ యంత్రాలను ఏర్పాటు చేసింది. ప్రతి రైతు భరోసా కేంద్రంలో ఒకటి చొప్పున ఏర్పాటు చేసింది. తద్వారా రైతులకు అవసరమైన ఎరువులు, మందుల నిలువ తెలుసుకోవడంతో పాటు సాగుకు అవసరమైన అంశాలను అందులో పొందుపరిచేందుకు అవకాశం కల్పించింది. అయితే గత ప్రభుత్వం నామమాత్రంగా వీటిని ఏర్పాటు చేసిందే తప్ప పూర్తి స్థాయిలో ఆచరణలోకి తీసుకురాలేదు. తద్వారా లక్షలాది రూపా యల ప్రజాధనం వృథా అయిందే తప్పా ఒరిగిందేమి లేదని పలువురు రైతులు విమర్శిస్తున్నారు. మండల వ్యాప్తంగా 12 ఆర్‌బీ కేంద్రాలలో 12 కియాస్క్ యంత్రాలను అప్పట్లో వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని వ్యవసాయ శాఖ అధికారి పేర్కొంటున్నారు. ఆ యంత్రాలను ఎందుకూ ఉపయోగించుకోకపోవడంతో ఆయా కేంద్రాలలో దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి.

ప్రచారం కొండంత... అచరణలో గోరంత

కియోస్క్ యంత్రాల ద్వారా రైతులకు సౌకర్యం కల్పిస్తామని అ ప్పట్లో వైసీపీ ప్రభుత్వం పేర్కొంది. ఆచరణలో మాత్రం గోరంతగా వ్యవహరించిందని పలువురు విమర్శిస్తు న్నారు. కనీసం కియోస్క్ యంత్రాలు ఎందుకు ఉపయోగపడతాయి, వాటి వల్ల ప్రయోజనం ఏమి అన్న విషయం ఇప్పటికీ చాలా మంది రైతులకు తెలియదు. దిష్టిబొమ్మల్లా ఉన్న ఆ యంత్రాలను కూటమి ప్రభుత్వమైనా ఉపయోగంలోకి తీసుకొచ్చి ప్రజాధనం వృథా కాకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు

● టీడీపీ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే కందికుంట



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

కదిరి, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): టీడీపీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఇస్తామని, పదవితో గౌరవిస్తామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. పట్టణంలోని పీఆర్ గ్రాండ్‌లో మంగళవారం నూతనంగా ఎన్నికైన క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లతో ప్రమాణస్వీకారం చేయించారు. ముందుగా టీడీపీ జెండాను ఆవిష్కరించారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించి, కేక్ కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇరవై సంవత్సరాలుగా పార్టీకోసం కష్టపడుతున్న ప్రతికార్యకర్తను గుర్తించి, పార్టీ పదవులతో గౌరవిస్తామన్నారు. ఐవీఆర్ఎస్ సర్వే వల్ల పార్టీలో కొంతమందికి పదవులు రాకపోయినా, నియోజకవర్గ ఎమ్మెల్యేగా పార్టీకోసం కష్టపడిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామన్నారు. నియోజకవర్గంలో 90వేలకుపైగా సభ్యత్వాలు ఉన్నాయంటే అది కార్యకర్తలందరి కృషే అన్నారు. అలాగే ఇరవై యేళ్లలో మొట్టమొదటసారిగా తనకు అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఇప్పుడు అవకాశం వచ్చిందన్నారు. ఇప్పుడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలందరూ మనవారే అన్నారు. వారి సమస్యల పరిష్కారానికి మనం పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. గతంలోలాగా తమకు సమయం ఇవ్వడంలేదని కొంతమంది కార్యక ర్తలు బాధపడడం లో అర్థం లేదన్నారు. నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా కార్యకర్తలకు తగినంత సమయం ఇవ్వలేకపోతున్నామని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. కదిరి, ఎన్పీకుంట రోడ్డు పూర్తి చేశామని, తలుపుల మండలంలో చెరువులకు హంద్రీనీవా నీరు అందించామన్నారు. మైనార్టీ విద్యాసంస్థలకు నిధులు విడుదల చేశామన్నారు. మరెన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ప్రతి కార్యకర్త వారి గ్రామాల్లో ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అనంతరం వార్డులు, పంచాయతీల వారీగా నాయకులతో మాట్లాడి, సమస్యలు తెలుసుకున్నారు. సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు వహీద్‌హుస్సేన్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పీవీ పవన్‌కుమార్‌రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ డైమండ్ ఇర్ఫాన్, కమ్మకార్పొరేషన్ డైరెక్టర్ మనోహర్‌నాయుడు, అగ్రికల్చర్ డైరెక్టర్ క్రిష్ణమూర్తితోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శత జయంతి వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు



ఆర్‌జే రత్నాకర్‌ను సన్మానిస్తున్న మంత్రి సవిత

పుట్టపర్తి, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలు రాష్ట్ర పండుగగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. మంగళవారం రాత్రిఆమె ప్రశాంతి నిలయంలో శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్టు కార్యాలయంలో ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్‌తో సమావేశమై ఏర్పాట్లపై చర్చించారు. అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు సత్యసాయి శతజయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఆయన రెండు రోజుల క్రితం వేడుకలకు ఆరుగురు మంత్రుల కమిటీ ఏర్పాటు చేయడమే గాక, అధికారులతో సమీక్ష నిర్వహించారన్నారు. ట్రస్టు ప్రతినిధుల సూచనల మేరకు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి సూచించినట్లు ఆమె పేర్కొన్నారు. అంతకుముందు రత్నాకర్‌ను మంత్రి పట్టుశాలువాతో సన్మానించారు. నాయకులు వెంకటరమణప్ప, సామకోటి ఆదినారాయణ పాల్గొన్నారు.

యూనిటీ మార్చ్‌ను విజయవంతం చేయండి: ఎమ్మెల్యే



పోస్టర్లను విడదల చేస్తున్న ఎమ్మెల్యే కందికుంట

కదిరి, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): భారత ప్రభ్యత్వం, యువజన వవ్యహారాలు క్రీడల మంత్రిత్వశాఖ, మై భారత్ జిల్లా పరిపాలన శాఖ , ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబోయే సర్దార్ యూనిటీ మార్చ్‌ను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు. కదిరి పట్టణంలో ఈనెల 15న నిర్వహించే యూనిటీ మార్చ్ పోస్టర్లను ఆయన విడుదల చేశారు. స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ నుంచి ప్రారంభించే పాదయాత్రలో నియోజకవర్గ యంత్రాంగం, పెద్ద ఎత్తున యువత పాల్గొనాలని పిలుపునిచ్చారు. మై భారత సత్యసాయి ప్రోగామ్ కోఆర్డినేటర్ జి.శ్రీనివాసులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాటి జీవన్‌కుమార్, ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ డైరెక్టర్ ప్రమాణ స్వీకారం



రాళ్లపల్లి షరీఫ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ధర్మవరం నాయకులు

ధర్మవరం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): విజయవాడలోని అన్నపూర్ణ కన్వెన్షన్‌హాల్‌లో సోమవారం నూర్‌బాషా దూదేకుల సంఘం రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్‌గా ధర్మవరానికి చెందిన రాళ్లపల్లిషరీఫ్, ఆ సంఘం రాష్ట్ర చైర్మన్ నాగుల్‌మీరా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ధర్మవరం నుంచి భారీఎత్తున తరలివెళ్లినట్లు టీడీపీ నాయకులు తెలిపారు. రాళ్లపల్లి షరీఫ్‌కు పూలమాలలు, పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్లను తినిపించి సంబరాలు చేసుకున్నారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో నాయకులు చింతలపల్లి మహేశ్‌చౌదరి, పరిశే సుధాకర్, ఫణికుమార్, నాగూర్‌హుస్సేన్, సంధా రాఘవ, పురుషోత్తంగౌడ్, మాధవరెడ్డి, జింకా పురుషోత్తం, గుడిపాటి చంద్ర, కొత్తపేట ఆది, కేశగాళ్ల శీన, విజయసారథి, అస్లాం ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ధర్మవరం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): పేదవారికి తక్షణమే వైద్యసహాయం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీశ్‌బాబు తెలిపారు. నియోజ కవర్గంలోని 25మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 35,57,807 విలువైన సీఎంఆర్ ఎఫ్ చెక్కులను హరీశ్‌బాబుతో పాటు బీజేపీ నాయకలు పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా హరీశ్ బాబు మాట్లాడుతూ... సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు.

ఆర్డీటీ ఆధ్వర్యంలో ఆర్ట్ ఫెస్టివల్

బత్తలపల్లి, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని ఆర్డీటీ ఫీల్డ్ కార్యాలయంలో మంగళవారం ఏరియా లెవల్ ఆర్ట్ ఫెస్టివ ల్‌ను మంగళవారం నిర్వహించారు. ఆ సంస్థ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. రంగోలి, చేతిరాత, బొమ్మలు గీయడం, పేపర్‌కటింగ్ తదితర వాటిలో పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఏటీఎల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లైన్‌మ్యాన్ మృతికి ఎమ్మెల్యే నివాళి

కదిరి అర్బన్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని పత్తిగడ్డకు చెందిన రమేష్ హిందూపురంలో లైన్‌మ్యాన్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం విధి నిర్వహణలో భాగంగా పని చేస్తున్న సమయంలో విద్యుదాఘాతంతో మృతి చెందాడు. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకురావడంతో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అక్కడి వెళ్లి మృతిని కుటుంబసభ్యులను పరామర్శించారు. భౌతికకాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.

గుంతలో పడి వ్యక్తి మృతి



రామునాయక్ మృతదేహం

కదిరి, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): తలుపుల మండలం గొల్లపల్లి తండాకు సమీపంలో గ్రీన్‌ఫీల్డ్ హైవేపక్కన ఉన్న గుంతలో ప్రమాదవశాత్తు కాలుజారి పడి రామునాయక్(53) అనే వ్యక్తి మృతి చెందినట్లు తలుపుల ఎస్ఐ నరసింహులు తెలిపారు. రాము నాయక్ కదిరి మండలం ఎర్రదొడ్డి గ్రామం బోడేనాయక్ తండా గ్రామ నివాసి. అతడు తన చిన్న కూతురు ను గొల్లపల్లితండాకు చెందిన వ్యక్తికి ఇచ్చి వివాహం జరిపించారు. ప్రస్తుతం చిన్నకుమార్తె వద్దే ఉండి జీవనం సాగిస్తున్నాడు. అతడు సోమవారం ఉదయం రైతు వినోద్ పొలంలో మొక్క జొన్న కలుపు తీయడానికి వెళ్లాడు. పని ముగిసిన తరువాత కాళ్లు, చేతులు శుభ్రం చేసుకోవడానికి గ్రీన్‌ఫీల్డ్ హైవే పక్కన ఉన్న గుంతలోకి దిగాడు. ప్రమాదవశాత్తు కాలుజారి గుంతలో పడిపోయాడు. ఎంత సేపటికి రాకపోవడంతో రైతు వినోద్ గుంత వద్దకు వెళ్లగా, రామునాయక్ చెప్పులు, బట్టలు గట్టుపైనే ఉన్నాయి. దీంతో వినోద్‌కు అనుమానం వచ్చి వెంటనే రామునాయక్ చిన్న అల్లుడు జగదీష్ నాయక్‌కు సమాచారం ఇచ్చాడు. హడావి డిగా జగదీష్ నాయక్ తన కుటుంబ సభ్యులతో వచ్చి వెతికి, పోలీసులకు సమచారం ఇచ్చా డు. ఎస్ఐ నరసింహులు తన సిబ్బందితో వచ్చి సంఘటన స్థలంలో గాలించారు. మంగళవారం సాయంత్రం గుంతలో ఉన్న శవాన్ని బయటికి తీశారు. మృతుడి భార్య అమ్ములుబాయి తలుపుల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. పోస్టుమార్టమ్ నిమిత్తం మృతదేహాన్ని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

● వార్డు సచివాలయ ఉద్యోగుల డిమాండ్.. ధర్నా



మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సచివాలయ ఉద్యోగులు

ధర్మవరం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): తమకు రావాల్సిన ఇంక్రిమెంట్లు, అరియర్స్, మెడికల్ బిల్లులు వెంటనే చెల్లించాలని మున్సిపాలిటీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న వార్డు సచివాలయ ఉద్యోగులకు డిమాండ్ చేశారు. ఐదు నెలల ఇంక్రిమెంట్లతో పాటు అరియర్స్ మెడికల్ బిల్లుల మంజూరులో మున్సిపాలిటీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్నారంటూ మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇంక్రిమెంట్లు, జీతాలు అమలు కాకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఉద్యోగులు సమర్పించిన మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు కూడా సంబంధిత శాఖల్లో అనవసరంగా పెండింగ్‌లో ఉంచారన్నారు. ఫలితంగా వైద్యఖర్చులను భరించాల్సిన పరిస్థితి తమకు ఏర్పడిందన్నారు. వీటిపై మున్సిపల్ కమిషనర్, పరిపాలన అధికారులకు ఎన్ని సార్లు తెలియజేసినా పట్టించుకోలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలోని ఇతర మున్సిపాలిటీల్లో ఇంక్రిమెంట్ బిల్లులు మంజూరయ్యాయని, ధర్మవరంలోనే కాలేదన్నారు. అనంతరం అధికారులు వచ్చి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వగానే సచివాలయ ఉద్యోగులు ధర్నా విరమించారు.

డ్వాక్రా బజార్ పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రులు

పుట్టపర్తి టౌన్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): సత్యసాయి శత జయంతి వేడుకల సందర్భంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యలో అఖిల భారత డ్వాక్రా బజార్ -2025 ప్రచార వాల్ పోస్టర్లను మంగళవారం స్థానిక శిల్పారామంలో జరిగిన కార్యక్రమంలో మంత్రుల బృందం ఆవిష్కరించింది. రెవెన్యూ శాఖ మంత్రి, జిల్లా ఇన్ చార్జి మంత్రి అనగాని సత్య ప్రసాద్, వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, వెనుకడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి సవిత, దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర రవాణా, ఆర్అండ్‌బీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎండీ కృష్ణబాబు, రాష్ట్ర పర్యాటక యువజన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్, ఎస్పీ సతీష్‌కుమార్, జేసీ మౌర్యభర ద్వాజ్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పాల్గొన్నారు. కాగా ఈనెల 15 నుంచి 25 వరకు స్వయం సహాయక సంఘాలు, గ్రామీణ కళాకారులు తయారుచేసిన చేనేత హస్తకళలు, ఆహార ఉత్పత్తుల అమ్మకాల కోసం డ్వాక్రా బజారులో స్టాళ్లు ఏర్పాటు చేయనున్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ, జిల్లా పర్యాటక ఇన్‌చార్జి అధికారి నరసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నూతన విద్యావిధానాలకు ఆద్యుడు మౌలానా

● జయంతి వేడుకల్లో వక్తలు



వివేకానంద డిగ్రీ కళాశాలలో నివాళులర్పిస్తున్న విద్యార్థినులు

ధర్మవరం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): భాతర విద్యారంగంలో నూతన విద్యావిధానాలకు ఆద్యుడు డాక్టర్ మౌలానా అబుల్‌కలాం అజాద్ అని స్థానిక వివేకానంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక వివేకానంద డిగ్రీకళాశాలలో మంగళవారం అబుల్‌కాలం ఆజాద్ 138 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

● బుక్కపట్నం: ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో శ్రీసత్యసాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ విద్యాదినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ఎస్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

● ఓబుళదేవరచెరువు: మండలంలోని అచ్చామియాపల్లి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్టుబడి గౌస్‌లాజమ్‌ను ఫీల్డ్ అసిస్టెంట్ సయ్యద్ శర్మాశ్ వలి, గ్రామస్థులు, విద్యార్థులు సన్మానించారు.

హామీలను అమలు చేయాలి

● ఎంఎండీఏ నాయకులు

ధర్మవరం, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ముస్లింలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు పరచాలని ముస్లిం మైనార్టీ డెవలప్‌మెంట్ అసోసియేషన్(ఎంఎండీఏ) జిల్లా అధ్యక్షుడు రోషన్‌జమీర్ డిమాండ్ చేశారు. మౌలానా అబుల్ కలాం 138వ జయంతి వేడుకలను గాంధీనగర్ ఎంఎండీఏ కార్యాలయంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ద్విచక్రవాహనం చోరీపై ఫిర్యాదు

కొత్తచెరువు, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): తన స్కూటీని గుర్తు తెలియని వ్యక్తులు ఈనెల 7న రాత్రి ఎత్తుకెళ్లారని మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు సిరాజుద్దీన్ మంగళవారం ఫిర్యాదు చేసినట్లు సీఐ మారుతీశంకర్ తెలిపారు. రోజు మాదిరిగానే స్కూటీని బుక్కపట్నం రహదారి పక్కన ఇంటి ఎదుట ఉంచారు. అయితే ఈ నెల 7న అర్ధరాత్రి దుండగులు ఎత్తుకెళ్లారని ఆయన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

పేకాట ఆడుతున్న ఐదుగురి అరెస్ట్

ధర్మవరం రూరల్, నవంబరు11(ఆంధ్రజ్యోతి):మండలంలోని బుడ్డారెడ్డిపల్లిలో పేకాట ఆడుతున్న ఐదుగురిని అరెస్టు చేసినట్లు రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. అందిన సమాచారం మేరకు మంగళవారం సిబ్బందితో కలిసి దాడులు చేశామన్నారు. ఐదుగురిని అరెస్టు చేసి వారివద్ద నుంచి రూ.10,150 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులు



విద్యార్థినులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

నంబులపూలకుంట, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని తూర్పునడింపల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన మంగళవారం మాట్లాడుతూ... ఈపాఠశాల చదువుతున్న విద్యార్థినులు శిరీష, రాధిక 35వ సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లో రాష్ట్ర స్థాయి పోటీల్లో మూడో స్థానంలో నిలిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. వారిని పాఠశాల ఉపాధ్యాయులు దుశ్శాలువా, పూలమాలతో సన్మానించారు.

చెస్ పోటీల్లో ధర్మవరం విద్యార్థుల ప్రతిభ



చెస్ పోటీల్లో ప్రతిభ కనబరచిన ధర్మవరం విద్యార్థులు

ధర్మవరం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): స్కూల్‌గేమ్స్ అంతర్ జిల్లాల చదరంగం పోటీలలో ధర్మవరం విద్యార్థులు ప్రతిభ కనబరచినట్టు బీఎస్‌కేచెస్ అకాడమి చీఫ్ కోచ్ ఆదిరత్నకుమార్ మంగళవారం తెలిపారు. మన్యంజిల్లా పార్వతీపురంలో ఈనెల 7వతేదీ నుంచి 9వతేదీ వరకు జరిగిన అంతర్ జిల్లాల చదరంగం పోటీలలో ధర్మవరానికి చెందిన చెస్ అకాడమి విద్యార్థులు ప్రతిభ కనబరిచారన్నారు. అండర్-14 విభాగంలో ఎంపీ సహృద్, పూజారి చందన, అండర్-19 విభాగంలో శ్రీధర్ బంగారు పతకాలు సాధించారన్నారు. టాప్ 10 స్థానాలలో ముగ్గురు బీఎస్‌కే అకాడమి క్రీడాకారులు సత్తాచాటినట్టు అకాడమీ చీఫ్ కోచ్‌లు ఆదిరత్నకుమార్, కిశోర్‌కుమార్ పేర్కొన్నారు.

న్యూస్ బాక్స్

ఉపాధ్యాయుడికి షోకాజ్ నోటీసు



గ్రామస్థుల సమక్షంలో విచారణ చేస్తున్న ఎంఈఓ

మడకశిర రూరల్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని తురకవాండ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు మురళీధర్‌కు మంగళవారం షోకాజ్ నోటీసు ఇచ్చినట్లు ఎంఈఓ భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. తురకవాండ్లపల్లి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు మురళీధర్ విధులు సక్రమంగా నిర్వహించడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు ఎమ్మెల్యే, డీఈఓకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. డీఈఓ ఆదేశాల మేరకు ఆ గ్రామానికి వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులను విచారించామని పేర్కొన్నారు. ఈ మేరకు సదరు ఉపాధ్యాయుడికి షోకాజ్ నోటీసు ఇచ్చినట్లు తెలిపారు. విచారణ నివేదికను డీఈఓకు పంపినట్లు ఎంఈఓ వెల్లడించారు.

పాఠశాలకు నీటి శుద్ధి యంత్రం వితరణ



పాఠశాలలో ఏర్పాటు చేసిన నీటిశుద్ధి యంత్రం

గోరంట్ల, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని వానవోలు ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు, గ్రామస్థుల సహకారంతో రూ.60వేలు విలువ చేసే తాగునీటిని శుద్ధి చేసే యంత్రాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఫ్లోరైడ్ తదితర సమస్యలను అధిగమించడం కోసం 1988-89 పూర్వ విద్యార్థులు నీటిశుద్ధి యంత్రం కోసం రూ.25వేల విరాళం అందించారు. హెచ్‌ఎం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్థులు ఇతర పూర్వ విద్యార్థుల వద్ద మిగతా మొత్తాన్ని సేకరించి నీటి శుద్ధి యంత్రాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎండీ చైర్మన్ రామాంజనేయులు, వైస్ చైర్మన్ ఈశ్వరమ్మ, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు శ్రీనాథ్, ఈశ్వరమ్మ, పద్మనాభ, బాలాజీ పాల్గొన్నారు.

నేడు 'పురం'లో శాంతి ర్యాలీ

హిందూపురం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో జరిగిన భారీ పేలుడు నేపథ్యంలో బుధవారం హిందూపురంలో టీడీపీ ఆధ్వర్యంలో ఉగ్రవాద చర్యలు నిరసిస్తూ నిరసన ర్యాలీ చేపడుతున్నట్లు టీడీపీ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, పట్టణాధ్యక్షుడు వెంకటేశులు తెలిపారు. ఉదయం 9 గంటలకు పొట్టి శ్రీరాములు సర్కిల్ నుంచి మెయిన్ బజార్‌మీదుగా అంబేడ్కర్ సర్కిల్ వరకు ర్యాలీ ఉంటుందన్నారు. ఇందులో ప్రజలు, కళాశాల విద్యార్థులు పాల్గొంటారని అన్నారు.

నేడు ప్రమాణ స్వీకారోత్సవం

స్థానిక ఆర్‌ఎంఎస్ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం ఉదయం 10 గంటలకు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ యూనిట్ గ్రామ, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం జరుగుతున్నట్లు టీడీపీ పట్టణ కన్వీనర్ వెంకటేశ్ తెలిపారు. నియోజకవర్గంలోని నాయకులు, క్లస్టర్ ఇన్చార్జ్‌లు, యూనిట్ బూత్ ఇన్‌చార్జ్‌లు హాజరు కావాలన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

సోమందేపల్లి, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని బ్రాహ్మణపల్లి, మంచేపల్లి, హుస్సేనాపురం అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం సీడీపీఓ శాంతలక్ష్మి తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరు, రికార్డులను పరిశీలించారు. ప్రీ స్కూల్ కార్యక్రమాలు, తదితర వాటి అమలు తీరుపై ఆరాతీశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.

గర్భిణులకు అన్నదానం

సోమందేపల్లి, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మంగళవారం మెకానిక్ ఫయాజ్ సోదరులు గర్భిణులకు అన్నదానం ఏర్పాటు చేశారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి వచ్చే గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించడమే లక్ష్యమని తెలిపారు. వైద్యులు ఓంకార్, సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ కట్టడాల తొలగింపు

పెనుకొండ, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): నగర పంచాయతీలోని అప్రూవల్ ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన భవనాలను తొలగిస్తున్నట్లు కమిషనర్ సతీష్‌కుమార్ తెలిపారు. నగర పంచాయతీలోని నూతన భవన నిర్మాణాలకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలన్నారు. ప్లాన్ అప్రూవల్‌కు ఎలాంటి తేడా లేకుండా భవనం నిర్మించుకోవాలన్నారు.

వాహనాల తనిఖీ

లేపాక్షి, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో సోమవారం కారుబాంబు పేలిన ఘటనతో పోలీసులు అప్రమత్తమయ్యారు. మండల వ్యాప్తంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. మంగళవారం చోళసముద్రం టోల్‌గేట్‌వద్ద ఎస్ఐ నరేష్ వాహనాల తనిఖీ నిర్వహించారు. ఆర్‌సీ, డీఎల్ పరిశీలించి వాహనదారులకు అవగాహన కల్పించారు. సీటు బెల్ట్ పెట్టుకోవాలని రికార్డులన్నీ సక్రమంగా ఉంచుకుని వాహనాలను నడపాలన్నారు. తనిఖీల్లో ఏఎస్ఐ షర్ఫుద్దీన్ సిబ్బంది పాల్గొన్నారు.

పశుసంవర్ధక శాఖలో ఉద్యోగోన్నతులు

అమరావతి, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): పశుసంవర్ధక శాఖలో 24 మంది అసిస్టెంట్ డైరెక్టర్లకు డిప్యూటీ డైరెక్టర్లుగా తాత్కాలిక ఉద్యోగోన్నతి కల్పించి, పోస్టింగ్‌లు ఇస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. దుత్తలూరులోని ప్రసన్న ఆంజనేయరెడ్డిని చిత్తూరు వెటర్నరీ పాలిక్లినిక్, అక్కడి రాజశేఖర్‌రెడ్డిని హిందుపూర్ పాలిక్లినిక్‌కు నియమించారు.

రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్‌కు సన్మానం

గోరంట్ల, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): జాతీయ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్‌గా ఎన్నికైన జీఎం సురేష్‌ను గోరంట్లలో బీజేపీ నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. పట్టణానికి చెందిన జీఎం సురేష్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్‌గా ఎంపికైన సందర్భంగా పార్టీ కార్యాలయంలో శాలువ, పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో బీజేపీ మండల కన్వీనర్ బోయ లక్ష్మీనారాయణ, నాయకులు మేదర శ్రీనివాసులు, పూల గంగాధర్, లక్ష్మీదేవి, ముంతాజమ్మ, పార్వతీబాయి, అశోక్, శంకర్, హరీష్, లక్ష్మీనర్సు, నరేష్, ఆంజనేయులు, అరుణ్ పాల్గొన్నారు.



జీఎం సురేష్‌ను సన్మానిస్తున్న నాయకులు

పట్టుగూళ్లతో ఉపాధి

- మూడు వారాల్లోనే పంట
- లాభాలు గడిస్తున్న రైతులు



చాలకూరు వద్ద సాగుచేసిన మల్బరీ పంట, చంద్రికల్లో పట్టుగూళ్లు

సోమందేపల్లి, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): సంప్రదాయ పంటలతో విసుగు చెందిన రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టిసారిస్తున్నారు. సోమందేపల్లి మండలంలోని కొన్ని గ్రామాల్లో పట్టుగూళ్ల పెంపకం చేపట్టి రైతులు ప్రతినెలా లాభాలు గడిస్తున్నారు. మండలంలో 625 ఎకరాల్లో మల్బరీ సాగు ఉంది. చాలకూరు, సుద్దకుంటపల్లి, కేతగానిచెరువు, మండ్లి, జూలుకుంట, కదిరేపల్లి, చల్లాపల్లి, కొలింపల్లి, పత్తికుంటపల్లిలో పట్టుగూళ్ల పెంపకంతో ఉపాధి పొందుతున్నారు. అత్యధికంగా చాలకూరు గ్రామంలో వంద ఎకరాలకుపైగా మల్బరీసాగులో ఉంది. 400 కుటుంబాలకు పైగా మల్బరీ సాగు చేసి పట్టుగూళ్ల పెంపకం చేపడుతున్నారు. కర్ణాటకలోని విజపురం నుంచి రెండో జ్వరం రేషం పురుగులను వంద గుడ్లు రూ.6వేలకు కొనుగోలుచేసి తీసుకొస్తున్నారు. వాటిని 16 రోజుల పాటు మల్బరీషెడ్లలో మేపి నాలుగు రోజులపాటు చంద్రికలో ఉంచుతున్నారు. నాలుగో జ్వరం తరువాత రేషం పురుగులు గూళ్లు అల్లడం ప్రారంభిస్తున్నాయని, 20 రోజుల్లో పంట చేతికొస్తుందని తెలిపారు. కర్ణాటకలోని శిడ్లఘట్ట మార్కెట్‌కు తరలిస్తున్నామని చెప్పారు. వంద గుడ్లకు 150 కిలోల పంట దిగుబడి వస్తుందని అంటున్నారు. గ్రామంలో ఎక్కువ భాగం సీబీ రకం సాగుచేస్తున్నట్లు తెలిపారు. బైవోల్టిన్‌సాగుకు వాతావరణం అనుకూలంగా ఉండకపోవడంతో సీబీ రకం పట్ల మొగ్గు చూపుతున్నట్లు రైతులు చెబుతున్నారు. పంట పెట్టుబడులు, కూలీల ఖర్చులు, టెంపో బాడుగలు పోను ఒక్కోపంటపై రూ.40నుంచి రూ.50వేల వరకు లాభం వస్తుందని రైతులు తెలిపారు. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో సీబీ పట్టుగూళ్ల ధర రూ.700 పలుకుతుండటంతో సరిపడా ఆదాయం వస్తోందన్నారు. తక్కువ కాలంలో చేతికొచ్చి సిరులు కురిపిస్తున్న పట్టుగూళ్ల పెంపకం పట్ల చాలా మంది రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఎరువులు, యూరియా కొరత వేధిస్తోందని తెలిపారు. ప్రభుత్వం సబ్సిడీ కింద గతంలో మంజూరు చేసిన మల్బరీ షెడ్లకు సంబంధించి ఇంకా గుడ్లు అందాల్సి ఉందని అన్నారు.

మల్బరీతో అధిక లాభాలు



పట్టుగూళ్ల పెంపకాన్ని కొన్నేళ్ల నుంచి చేపడుతున్నాం. ప్రస్తుతం సీబీ పట్టుగూళ్ల ధర కిలో రూ.700 పలుకుతోంది. అధిక లాభాలు వస్తున్నాయి. వ్యవసాయ పెట్టుబడులు, కూలీ ఖర్చు, ట్రాన్స్‌పోర్ట్ ఖర్చు పోను పంటపై రూ.40వేలు నుంచి రూ.50వేల వరకు ఆదాయం వస్తోంది.

- గోవిందప్ప, రైతు, కేతగానిచెరువు

మల్బరీ షెడ్లుకు బిల్లులు చెల్లించాలి



గతంలో మంజూరైన రేషం షెడ్లను నిర్మించిన రైతులకు ప్రభుత్వం నుంచి బిల్లులు అందాల్సి ఉంది. మూడెకరాల్లో మల్బరీ సాగుచేశాను. వంద నుంచి 150 కిలోల దిగుబడి వస్తుంది. మార్కెట్‌లో ధర ఉండటంతో పట్టు రైతులు లాభాలు అర్జిస్తున్నారు.

- మంజునాథ, రైతు, చాలకూరు

గొల్లాపురంలో హెచ్‌టీఎల్ పరిశ్రమకు భూమిపూజ



గొల్లాపురం వద్ద శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

హిందూపురం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని గొల్లాపురం పారిశ్రామికవాడలో మంగళవారం హెచ్‌టీఎల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వర్చువల్ పద్ధతిలో భూమిపూజ నిర్వహించారు. గొల్లాపురం వద్ద జరిగిన భూమిపూజ కార్యక్రమానికి నియోజకవర్గ టీడీపీ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ రమేష్, ఎమ్మెల్యే పీఏ వీరయ్య పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్టీఆర్ సీఎంగా ఉన్నకాలంలో తూమకుంట పారిశ్రామికవాడ ఏర్పాటు చేశారని తెలిపారు. నియోజకవర్గానికి మరిన్ని పరిశ్రమలు వస్తాయని తెలిపారు. లేపాక్షి, హిందూపురం మండలాల్లో కూడా త్వరలోనే మరిన్ని పరిశ్రమలు తీసుకురావడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, ఎమ్మెల్యే బాలకృష్ణ కృషిచేస్తున్నారని అన్నారు. హెచ్‌టీఎల్ పరిశ్రమ ఇప్పటికే రూ.50కోట్లతో నడుస్తుండగా.. మరో రూ.100కోట్లతో మరో పరిశ్రమకు శ్రీకారం చుట్టడం అభినందనీయం అన్నారు. హెచ్‌టీఎల్ పరిశ్రమ ఎండీ అనీస్‌బన్సల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటుకు సహకరిస్తున్న తీరు అభినందనీయం అన్నారు. ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు ఇలాగే సహకరిస్తే మరిన్ని పరిశ్రమలు వస్తాయని అన్నారు. కార్యక్రమంలో లేపాక్షి వద్ద ఉన్న డెనిమ్ పరిశ్రమ ఎండీ రిషబ్‌బన్సల్, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బేవనహళ్లి ఆనంద్, మార్కెట్‌యార్డ్ చైర్మన్ అశ్వర్థనారాయణరెడ్డి, నాయకులు రాము, వెంకటేష్, పరిశ్రమల అధికారి సంజీవ్, ఎమ్మెల్యే పీఏ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం : ఎమ్మెల్యే



ఇంటి పట్టాలు అందిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

మడకశిరటౌన్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంలో ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే ఏకైక లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నగర పంచాయతీ పరిధిలో 70 మంది లబ్ధిదారులకు 2.0 కింద ఇంటి పట్టాలను అందించారు. అందుకు సంబంధించి బుధవారం భూమి పూజ కార్యక్రమానికి హాజరవుతారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వివరించారు. తమది చేతల ప్రభుత్వం అని, వైసీపీ వలె మాట ప్రభుత్వం కాదన్నారు. వైసీపీ అధినేత జగన్ అరచేతిలో వైకుంఠాన్ని చూపారని తెలిపారు. ప్రతి పేదవాడు సొంతిల్లు నిర్మించుకోవాలని ఎదురు చూస్తుంటారని, అలాంటి వారి ఆశలను తమ ప్రభుత్వంలో తీర్చేందుకు అన్ని చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ నరసింహరాజు, కమిషనర్ పగడాల జగన్నాథ్, పట్టణ అధ్యక్షుడు నాగరాజు, కౌన్సిలర్లు బలరాం, నాగేంద్ర, ఉమాశంకర్, మేఘన రమేష్, తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన న్యాయవాదులు



హైకోర్టు న్యాయమూర్తికి వినతి పత్రం ఇస్తున్న న్యాయవాదులు

హిందూపురం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): అమరావతిలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రఘునందన్‌రావును హిందూపురానికి చెందిన న్యాయవాదులు కలిశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వన్నేరప్ప, శివశంకర్, ఇందాద్, కృష్ణమూర్తి కలిసి స్థానికంగా కోర్టులో ఉన్న సమస్యలను వివరించారు. గత మార్చి నుంచి జూనియర్ సివిల్ జడ్జి పోస్టు ఖాళీగా ఉండటంతో కక్షిదారులు, న్యాయవాదులు సమస్య ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కోర్టు భవన సముదాయాలు కూల్చివేయడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని అన్నారు. దీనివల్ల ఇబ్బందులు పడుతున్నామని న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లారు. కోర్టు భవనాలు లేక రెండు చోట్ల కోర్టులు జరుగుతున్నాయని, దీనివల్ల న్యాయవాదులకు తీవ్ర ఇబ్బంది తలెత్తిందని ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

మౌలానా అబుల్ కలాం సేవలు మరువలేనివి

పెనుకొండ, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుదర్శన్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కళాశాలలో అబుల్ కలాం ఆజాద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ జయప్ప మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

● గోరంట్ల : పట్టణంలోని ఏస్కేడీఆర్, ఎస్‌పీవీఎం డిగ్రీ కళాశాలల్లో జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు భక్తవత్సలం, విజయలక్ష్మీ, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ పీఓలు ఆజాద్, బాలమోహన్ పాల్గొన్నారు.

సత్యసాయి శత జయంతి వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు



ఆర్‌జే రత్నాకర్‌ను సన్మానిస్తున్న మంత్రి సవిత

పుట్టపర్తి, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. మంగళవారం రాత్రి ఆమె ప్రశాంతి నిలయంలో సత్యసాయి సెంట్రల్ ట్రస్టు కార్యాలయంలో ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్‌తో సమావేశమై ఏర్పాట్లపై చర్చించారు. అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు సత్యసాయి శతజయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నారని తెలిపారు. రెండు రోజుల క్రితం వేడుకలకు ఆరుగురు మంత్రుల కమిటీ ఏర్పాటు చేశారని, అధికారులతో సమీక్ష నిర్వహించారన్నారు. అంతకుముందు రత్నాకర్‌ను మంత్రి పట్టు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు వెంకట రమణప్ప, సామకోటి ఆదినారాయణ పాల్గొన్నారు.

సజావుగా మండల సర్వసభ్య సమావేశం

అమరాపురం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ ఈరన్న అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీఓ రామారావు, ఏపీఎంసీ మార్కెట్‌యార్డ్ చైర్మన్ గురుమూర్తి, ఏపీ ఐఐసీ డైరెక్టర్ కోళ్లకండ రామక్రిష్ణ పాల్గొన్నారు. సమావేశం ప్రశాంతగా జరిగింది. పలువురు సభ్యులు తమ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు స్వరక్క, నరసింహమూర్తి, తహసీల్దార్ లక్ష్మీనరసింహ, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు మంజూరు కాలేదని ప్రజాప్రతినిధుల ఆగ్రహం

అడ్డుపడుతున్నాడంటూ డిప్యూటీ ఎంపీడీఓపై ఆరోపణలు



బిల్లుల మంజూరుపై ఎంపీడీఓను ప్రశ్నిస్తున్న ప్రజాప్రతినిధులు

పరిగి, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): పంచాయతీ అభివృద్ధి కోసం చేసిన పనులకు బిల్లులు మంజూరు చేయకపోవడంపై సభ్యులు మండిపడ్డారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ సవిత ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. గతంలో పంచాయతీ అభివృద్ధి కోసం వడ్డీలకు రుణాలు తీసుకొచ్చి పనులు చేయించామని, సచివాలయంలో బిల్లుల మంజూరుకు దరఖాస్తులు చేసుకుంటే డిప్యూటీ ఎంపీడీఓ విజయభాస్కర్ అడ్డుపడుతున్నారని ఆగ్రహించారు. తాను చెప్పేవరకు ఎలాంటి బిల్లులు చేయరాదని, డిజిటల్ కీని తనవద్దే ఉంచుకోవడం ఏమిటని ప్రశ్నించారు. సర్వసభ్య సమావేశంలో నిలదీస్తారని ముందే ఊహించి సెలవుపై వెళ్లడం సమంజసం కాదని అన్నారు. ఈ విషయంపై డిప్యూటీ ఎంపీడీఓను వివరణ కోరాలని ఎంపీడీఓ రెడ్డప్పను ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. దీంతో ఆయనను ఫోన్‌లో సంప్రదించడంతో.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే తాను నడుచుకుంటున్నానని అన్నారు. బుధవారం విధుల్లోకి వచ్చాక వివరిస్తానని అన్నారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ లేఅవుట్లలో కొందరు రాజకీయ నాయకులు, ప్రజాసంఘాల ముసుగులో సైట్లను ఆక్రమించుకుని ఎక్కువ ధరలకు బయట వ్యక్తులకు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ఈ విషయంపై తహసీల్దార్ హసీనాసుల్తానా మాట్లాడుతూ.. పూర్తి వివరాలు సేకరించి అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే ఇంటి స్థలాలు మంజూరుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంపీ బీకే పార్థసారథి

పెనుకొండ, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా విడుదలైన చెక్కులను ఎంపీ బీకే పార్థసారథి అందించారు. మంగళవారం పట్టణంలోని ఎంపీ కార్యాలయంలో ఆయన పరిగి, సోమందేపల్లి, పెనుకొండ, సేవామందిరం, రొద్దం, వినాయకనగర్, హిందూపురం, గోరంట్ల, ధర్మవరం, చిలమత్తూరు మండలాలకు చెందిన 15 మందికి సీఎం సహాయనిధి ద్వారా రూ.16,69,109 చెక్కులను అందించారు. కార్యక్రమంలో నాయకులు రొద్దం నరసింహులు, గుట్టూరు సుబ్బరాయుడు పాల్గొన్నారు.

బ్యాంక్ ఉద్యోగుల నిరసన



నిరసన తెలుపుతున్న బ్యాంక్ ఉద్యోగులు

హిందూపురం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం బ్యాంక్ ఉద్యోగులు కరూర్ వైశ్యా బ్యాంక్ వద్ద నిరసన తెలిపారు. కమిటీ ప్రతినిధులు బాలకృష్ణ, ప్రసన్నకుమార్, త్రివేణి మాట్లాడుతూ ప్రైవేట్ బ్యాంకులను జాతీయకరణ, క్లరికల్, సబ్‌స్టాఫ్ క్యాడర్లు శాశ్వత నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు పరిష్కారమయ్యేంతరవకు నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక



విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

గోరంట్ల, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): కదిరి డిగ్రీ కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో గోరంట్ల విద్యార్థి తేజ రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. గోరంట్ల ఉన్నత పాఠశాలలో 9వతరగతి చదువుతున్న తేజ హ్యాండ్‌బాల్ విజేతగా నిలవడంతో హెచ్‌ఎం ఈశ్వర్ ప్రసాద్ మంగళవారం అభినందన సభ నిర్వహించారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

లేపాక్షి, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హిందూపురం రూరల్ సీఐ జనార్దన్ అన్నారు. మంగళవారం ఉప్పరపల్లిలో మహిళలు, గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో కొత్త వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ నరేష్, పాల్గొన్నారు.

ఘనంగా ఒణికే ఓబవ్వ జయంతి

పావగడ, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): కన్నడ వీరవనిత ఒణికే ఓబవ్వ జయంతిని పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. గ్రేడ్-2 తహసీల్దార్ ప్రసాద్, ఆర్ఐ రాజగోపాల్, నాయకులు ఓబవ్వ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు.

ద్విచక్ర వాహనాలు స్వాధీనం

హిందూపురం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): దొంగలను అరెస్టు చేసి 20 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని డీఎస్పీ మహేష్ తెలిపారు. మంగళవారం ద్విచక్రవాహనాల దొంగల అరెస్ట్ వివరాలను వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ వద్ద విలేకరులకు వెల్లడించారు. ఉదయం గుడ్డం అండర్‌బ్రిడ్జివద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ద్విచక్రవాహనాల్లో వెళ్తున్న వారు పోలీసులను చూసి వెనక్కు తిప్పుకుని పోయే ప్రయత్నం చేశారు. దీంతో వన్‌టౌన్ సీఐ రాజగోపాల్ నాయుడు, ఎస్ఐ శ్రీధర్, ఏఎస్ఐ మద్దిలేటి వారిని వెంబడించి పట్టుకున్నారు. పట్టుబడిన వారిలో పట్టణంలోని టిప్పుఖాన్ స్ట్రీట్‌కు చెందిన మహ్మద్‌గౌస్, రహమత్‌పురానికి చెందిన షేక్ ఇస్మాయిల్, సీపీఐ కాలనీకి చెందిన షేక్ అజ్మతుల్లా, ఆటోనగర్‌కు చెందిన షేక్ అబ్దుల్లాతోపాటు మరో నలుగురు మైనర్లు పట్టుబడ్డారని తెలిపారు. వారిని విచారించగా ఇటీవల సుమారు రూ.15లక్షలు విలువచేసే 20 ద్విచక్రవాహనాలను ఎత్తుకెళ్లినట్లు పోలీసుల విచారణలో వెల్లడించారు. 20 ద్విచక్రవాహనాలను తెప్పించి నలుగురిని అరెస్ట్ చూపారు. మైనర్లను అనంతపురం జువైనల్ కోర్టులో హాజరు పరిచినట్లు డీఎస్పీ తెలిపారు. సమావేశంలో సీఐలు రాజగోపాల్‌నాయుడు, జనార్దన్, అబ్దుల్ కరీం ఉన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కేసులు

హిందూపురం, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): విద్యార్థులను తరలించే కళాశాలల బస్సులు రవాణాశాఖ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, లేదంటే యజమానులు, డ్రైవర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని రవాణాశాఖ అధికారులు హెచ్చరించారు. హిందూపురం సబ్‌డివిజన్‌లోని 95 బస్సుల డ్రైవర్లను మంగళవారం ఆర్టీఓ కార్యాలయం వద్దకు పిలిపించారు. బస్సుల ఫిట్‌నెస్, బీమా, పర్మిట్ తదితర అంశాలను తనిఖీ చేశారు.